అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 295 | 06-12-2025 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00


## ప్రతి పేదవాడికి ఇందిరమ్మ
# ఇల్లు మా లక్ష్యం

- అర్బన్ ఏరియాల్లో కూడా బహుళ అంతస్థుల నివాసాలు
- హిల్ట్ పాలసీపై కెటిఆర్‌వి అర్థం లేని విమర్శలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి

2 లో..



తమ ప్రభుత్వం వచ్చాక పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.



## హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో విచారణ

2

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ

## సిఎం నిర్ణయంపైనే
# రాజీనామా ఆధారం

### ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం వ్యాఖ్యలు

హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి



రాజీనామాపై ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన రాజీనామా అంశాన్ని సీఎం నిర్ణయంతో ముడిపెట్టాడు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశిస్తే రాజీనామా చేయమని వెనకాడనన్నారు. తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఫైట్ చేయడం, గెలవడం తన రక్తంలోనే ఉందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని హిమాయత్‌నగర్, నారాయణగూడలో రూ.1.40కోట్లతో చేపట్టనున్న డ్రైనేజీ, రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం అనర్హత వేటు అంశంపై దానం స్పందించారు. రాజీనామా ప్రస్తావన ఇంకా రాలేదు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. నాకు ఎన్నికలు కొత్త కాదు.. ఇప్పటికి 11 సార్లు కొట్లాడిన చరిత్ర ఉంది. అనర్హత అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. నా వాదనలు వినిపిస్తానని అన్నారు. రేవంత్‌రెడ్డి మరో పదేళ్లు సీఎంగా కొనసాగితేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది. రైజింగ్ తెలంగాణ కోసం తలపెట్టిన గ్లోబల్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహిస్తుందని అన్నారు.

## భారత్‌తో బంధం మరింత
# బలోపేతం

- భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం
- ఇరుదేశాల మధ్య మరింత వాణిజ్య సహకారం
- అమెరికా ఆంక్షలు ఉన్నా చమురు రవాణా ఆగదు
- సొంత కరెన్సీలతో వ్యాపారానికి చేరువగా ఉన్నాం
- అణువిద్యుత్ తదితర రంగాల్లో సహకారం కొనసాగిస్తాం
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలసి నడుస్తాం
- ఉక్రెయిన్‌తో యుద్ధంపై మోడీ సూచనలు స్వాగతిస్తున్నాం
- మోడీతో భేటీలో సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్

వివరాలు 6 లో..



## బిఆర్ఎస్ పాలనలో
# అభివృద్ధిని గాలికి వదిలేశారు

- ఫాంహౌజ్‌లు కట్టుకుని వేలకోట్లు వెనకేసుకున్నారు
- వరివేస్తే ఉరి అని రైతులను బెదరించారు
- సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తున్నాం
- రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్నాం
- రాష్ట్రంలో కోటి 10 లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం
- 3 కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యం ఇస్తున్నాం
- ఉచిత విద్యుత్‌కు పేటెంట్ కాంగ్రెస్ మాత్రమే
- హైదరాబాద్ తరహాలో వరంగల్ అభివృద్ధి చేస్తున్నాం
- ప్రజాపాలన విజయోత్సవ సభలో సిఎం రేవంత్ రెడ్డి

వివరాలు 7 లో..





## హైకోర్టుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షమాపణ

వార్త 2లో

## శంషాబాద్ విమానాశ్రయంలో
# ప్రయాణికుల ఆందోళన

- ఇండిగో విమానాల రద్దుతో ప్రయాణికుల ఆగ్రహం
- ఏపి మంత్రి పార్థసారథి చొరవతో అయ్యప్ప భక్తులకు ప్రత్యేక విమానం

2





## సాయి ఈశ్వర్ మరణానికి
# ప్రభుత్వానిదే బాధ్యత

2 లో..

## మరో బాలుడిపై వీధికుక్క దాడి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

హైదరాబాద్‌లో మరో బాలుడిపై వీధి కుక్కలు దాడికి తెగబడ్డాయి. యూసుఫ్‌గూడ పరిధిలోని శ్రీలక్ష్మీనరసింహ నగర్‌లో ఇంటి ముందు ఆడుకుంటున్న మాన్వీత్ నందన్ అనే రెండేళ్ల చిన్నారిపై వీధి కుక్క దాడికి దిగింది. చిన్నారి చేతిని కరిచే ప్రయత్నం చేసింది. అక్కడే ఉన్న బాలుడి తాత అప్రమత్తమై కర్రతో కొట్టడంతో వీధికుక్క అక్కడి నుంచి వెళ్లిపోయింది. అనంతరం గాయాలపాలైన బాలుడిని కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. కాగా, వీధికుక్కల విజృంభణపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నగరంలో వీధి కుక్కల దాడులు జరుగుతున్నా, ప్రభుత్వం, జీహెచ్ఎంసీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు.

## పోటీపరీక్షలకు సిద్ధం కండి

### త్వరలోనే ఉద్యోగ నోటిఫికేషన్ ఇస్తాం

### రాజకీయాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దు

### నిరుద్యోగులకు సిఎం రేవంత్ కీలక సూచన

వరంగల్, అక్షరకలం ప్రతినిధి



నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచన చేశారు. నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని.. త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వబోతున్నామని చెప్పారు. పంచాయితీ ఎన్నికల కోసం చదువుకున్న యువత సమయం వృధా చేసుకోవద్దని సూచించారు. రాజకీయాలు ఎప్పుడైనా చేయొచ్చని.. వయోపరిమితి దాటితే ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులు అవుతారని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించుకోవాలని.. చదువుకుంటేనే మీ పిల్లలు.. కుటుంబాలు బాగుపడతాయని అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా శుక్రవారం నర్సంపేటలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.508 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మా లక్ష్యం

## అర్బన్ ఏరియాల్లో కూడా బహుళ అంతస్థుల నివాసాలు

### హిల్ట్ పాలసీపై కెటిఆర్‌వి అర్థం లేని విమర్శలు

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తమ ప్రభుత్వం వచ్చాక పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు కేటాయించే బాధ్యత తీసుకున్నట్లు పేర్కొన్నారు. వచ్చే మూడేళ్లలో అర్బన్ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం. ఇక్కడ జీ ప్లస్ త్రీ, జీ ప్లస్ ఫోర్ విధానంలో నిర్మిస్తాం. మధ్యతరగతి వర్గాలకూ మంజూరయ్యేలా చర్యలు చేపట్టాం. ప్రస్తుతం 3.82 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలో మూడు లక్షల ఇందిరమ్మ ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. త్వరలో లక్ష ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధం అవుతాయని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మూడు లక్షల ఇళ్లకు గృహప్రవేశం పూర్తి అవుతుందని వివరించారు. వచ్చే ఏప్రిల్ నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం అవుతుందని చెప్పుకొచ్చారు. కోర్ అర్బన్ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం కూడా ప్రణాళిక సిద్ధమైందని వెల్లడించారు. గ్రౌండ్ ప్లస్ ఫోర్ బిల్డింగ్ నిర్మించి పేదలకు ఇచ్చే ప్రణాళికలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. త్వరలో అర్బన్ ప్రణాళిక ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఓ ఆర్ ఆర్‌కు ఆనుకుని నలువైపులా ఉన్న స్థలాల్లో ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఒక్కో చోట 10వేల ఇళ్లు నిర్మించి నో ప్రాఫిట్, నో లాస్ కింద మధ్యతరగతి ప్రజలకు ఇస్తామని వివరించారు. గ్లోబల్ సమ్మిట్‌లో ప్రణాళికలు ప్రకటిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గగత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ శాఖను నిర్వీర్యం చేసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్ శాఖను తిరిగి తాము బలోపేతం చేశామని వివరించారు. గతంలో నిర్మించి మధ్యలో వదిలేసిన ఇళ్లకు కూడా ఇందిరమ్మ పథకం వర్తింపజేయాలని తాము ఆలోచిస్తున్నామని చెప్పుకొచ్చారు. రూరల్‌లో, అర్బన్‌లో ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు కూడా త్వరలో శుభవార్త చెబుతామని పేర్కొన్నారు. ఒక విడతలోనే ఇళ్లు ఇచ్చి తాము చేతులు దులుపుకోమని చెప్పుకొచ్చారు. హిల్ట్‌పాలసీ పై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. హిల్ట్ పాలసీపై కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ అధికారంలోకి వస్తే హిల్ట్ పాలసీ రద్దు చేస్తామని అంటున్నారని... నోటికొచ్చినట్లుగా కేటీఆర్ మాట్లాడటం సరికాదని హితవు పలికారు. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని.. వారి హయాంలో ఇష్టం వచ్చినట్లుగా చేశారని ఫైర్ అయ్యారు. తమ ప్రభుత్వం చాలా వినూత్న నిర్ణయాలు తీసుకుంటుందని.. కేసీఆర్ హయాంలో లాగా తాము చేయమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

## హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో విచారణ

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

: హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. హిల్ట్ పాలసీపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిటిషన్లు దాఖలు చేశారు. 9,292 ఎకరాల భూ కేటాయింపుల విషయంలో రూపొందించిన జీఓ నిబంధనలకు విరుద్ధంగా ఉందని హైకోర్టుకు ఆయన తెలిపారు. దీనిపై సీబీఐ లేదా ఈడీ దర్యాప్తు చేయించాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు ఉన్న రికార్డులను సీజ్ చేసి ఫోరెన్సిక్ ఆడిట్ చేయించాలని కోర్టుకు విన్నవించారు. పిటిషనర్ వాదనలు విన్న ధర్మాసనం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. వెంటనే రిప్లై ÷ల్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 29వ తేదీకి వాయిదా వేసింది హైకోర్టు.

## హైకోర్టుకు హైడ్ర కమిషనర్ రంగనాథ్ క్షమాపణ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలంగాణ హైకోర్టుకు హాజరై క్షమాపణ చెప్పారు. బతుకమ్మకుంట కేసు విచారణలో భాగంగా ఆయన హాజరయ్యారు. ఈ కేసులో హైడ్రాపై ఎ.సుధాకర్‌రెడ్డి అనే వ్యక్తి కోర్టు ధిక్కరణ పిటిషన్ వేశారు. ఈక్రమంలో న్యాయస్థానం ఆదేశాలతో రంగనాథ్ శుక్రవారం కోర్టుకు వచ్చారు. గతంలోనే హాజరు కావాల్సి ఉండగా హాజరు కాలేదు. దీంతో హైకోర్టు తీవ్రంగా పరిగణించి ఆదేశాలు జారీచేసింది. దీంతో ఆయన హాజరయ్యారు. హైదరాబాద్ బతుకమ్మకుంట పరిధిలోని ప్రైవేటు స్థలానికి సంబంధించి యథాతథస్థితిని కొనసాగించాలని జూన్ 12న ఇచ్చిన ఉత్తర్వులను ఉల్లంఘించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాలంటూ సుధాకర్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై అక్టోబరు 31న విచారించిన హైకోర్టు.. కోర్టు ధిక్కరణ చర్యలు ఎందుకు తీసుకోరాదో నవంబరు 27న వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలంటూ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. అయితే బాచుపల్లిలో అత్యవసర పనులు ఉన్నందున హాజరుకాలేకపోతున్నానని.. మినహాయింపు కోరుతూ రంగనాథ్ మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ మౌసమీ భట్టాచార్య, జస్టిస్ బి.ఆర్.మధుసూదన్‌రావులతో కూడిన ధర్మాసనం నవంబర్ 27న విచారణ చేపట్టింది. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది స్వరూప్ ఊరిళ్ల వాదనలు వినిపిస్తూ తప్పనిసరి అధికారిక విధులతోపాటు, తన హాజరుతో కోర్టును ఇబ్బంది పెట్టరాదన్న కారణంగా మినహాయింపు కోరుతున్నారనగా ధర్మాసనం తీవ్రంగా స్పందిస్తూ ఆయన కోర్టు పట్ల చూపిన దయకు అభినందనలు తెలియజేస్తున్నామని వ్యాఖ్యానించింది. కోర్టు తలచుకుంటే ధిక్కరణను ఎదుర్కొంటున్న కమిషనర్‌ను ఉదయం నుంచి సాయంత్రం వరకు కోర్టులో నిలబెట్టగలదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించింది. హాజరు మినహాయింపునకు నిరాకరిస్తూ కమిషనర్ దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌ను కొట్టివేసింది. ఈక్రమంలో శుక్రవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ తాజాగా హైకోర్టు ఎదుట హాజరై క్షమాపణలు చెప్పారు.

## శంషాబాద్ విమనాశ్రయంలో ప్రయాణికుల ఆందోళన

### ఇండిగో విమానాల రద్దుతో ప్రయాణికుల ఆగ్రహం

### ఎపి మంత్రి పార్థసారథి చొరవతో అయ్యప్ప భక్తులకు ప్రత్యేక విమానం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఇండిగో విమానాల రాకపోకలను నిలిపేయడంతో శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తం 92 విమానాలు రద్దు చేసినట్లు ఆ సంస్థ వెల్లడించింది. ఇందులో శంషాబాద్‌కు రావాల్సినవి 43, ఇక్కడి నుంచి వెళ్లాల్సినవి 49 ఉన్నాయి. ముందుగా బుక్ చేసుకున్న సర్వీసుల రద్దుపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్ఇన్ అయిన తర్వాత రద్దు సమాచారం ఇవ్వడంపై నిరసన తెలిపారు. మరోవైపు విశాఖ నుంచి 8 ఇండిగో విమాన సర్వీసులు రద్దు చేశారు. వీటిలో హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, అహ్మదాబాద్‌కు వెళ్లాల్సినవి ఉన్నాయి. ఏపీ మంత్రి పార్థసారథి జోక్యంతో శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులకు ప్రత్యేక విమాన సదుపాయాన్ని కల్పించారు. అంతకుముందు విజయవాడ వెళ్లేందుకు శంషాబాద్‌లో ఇండిగో విమానం కోసం పార్థసారథి వేచి ఉన్నారు. అయ్యప్ప భక్తులు ప్రయాణించే విమానం ఆలస్యంపై అడిగి తెలుసుకున్నారు. వారి ఆందోళనను గమనించి స్వయంగా కేంద్రమంత్రి రామ్మోహన్‌తో మాట్లాడారు. శబరిమలకు విమాన సర్వీసు ఏర్పాటు చేయించారు. విజయవాడకు వెళ్లాల్సిన విమానం మిస్ కావడంతో మంత్రి పార్థసారథి రోడ్డు మార్గంలో బయలుదేరారు. తమకోసం శ్రమపడి ప్రయాణ సదుపాయం కల్పించిన ఆయనకు అయ్యప్ప భక్తులు ధన్యవాదాలు తెలిపారు. ఇకపోతే దేశీయ విమానయాన సంస్థ ఇండిగో విమానాల రద్దు పరంపర కొనసాగుతున్నది. సిబ్బంది కొరత, సాంకేతిక సమస్యలతో వరుసగా మూడో రోజూ పెద్ద సంఖ్యలో సర్వీసులు నిలిచిపోయాయి. శుక్రవారం మొత్తం 500కుపైగా విమానాలను సంస్థ రద్దు చేసింది. దీంతో ఎయిర్‌పోర్టుల్లో ఇండిగో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. బోర్డింగ్ ప్రక్రియ ముగిసి 12 గంటలవుతున్నా తాము వెళ్లాల్సిన విమానానికి సంబంధించిన ఎలాంటి సమాచారం లేకపోవడంతో ఆందోళలనకు దిగుతున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో అయ్యప్ప స్వాముల నిరసనతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకున్నది. హైదరాబాద్ నుంచి కొచ్చి వెళ్లాల్సిన విమానం 12 గంటల పాటు ఆలస్యం కావడంతో అయ్యప్పలు ఆందోళనకు దిగారు. ఇండిగో విమానం గురువారం సాయంత్రం హైదరాబాద్ నుంచి కొచ్చి వెళ్లాల్సి ఉంది. ఈ విమానంలో వెళ్లాల్సిన అయ్యప్ప భక్తులు సాయంత్రమే శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అయితే, విమానం శుక్రవారం ఉదయానికి కూడా బయలుదేరకపోవడంతో వారు ఆందోళనకు దిగారు. బోర్డింగ్ గేటుకు అడ్డంగా బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. 12 గంటలుగా తాము విమానాశ్రయంలోనే ఉన్నామని, విమానం గురించి తమకు సమాచారం ఇవ్వడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేయలేదని అసహనం వ్యక్తం చేశారు. కాగా, ఇండిగో విమానాల రద్దు కారణంగా ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు, మూడు రోజులుగా విమానా సర్వీసులు లేకపోవడంతో ఎయిర్‌పోర్టుల్లో ప్రయాణికులు పడిగాపులు కాస్తున్నారు.



## సాయి ఈశ్వర్ మరణానికి ప్రభుత్వానిదే బాధ్యత

### బిసి రిజర్వేషన్లతో మోసం వల్లే అతను ఆత్మహత్య

### అతని కుటుంబానికి 50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

### బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు డిమాండ్

హైదరాబాద్, , అక్షరకలం ప్రతినిధి

సాయిఈశ్వర్ మరణానాకి ప్రభుత్వానిదే బాధ్యతని బిఆర్ఎస్ ఆరోపించింది. బిసి రిజర్వేషన్ల పేరుతో మోసం చేయడం వల్లనే అతను ఆత్మహత్యకు పాల్పడ్డాడని విమర్శించింది. బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి చేసిన దారుణమైన మోసానికి సాయి ఈశ్వర్ అనే యువకుడి నిండు ప్రాణం బలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీకి కాంగ్రెస్ సర్కారు తూట్లు పొడవడాన్ని తట్టుకోలేకే ఈశ్వర్ ఆత్మాహుతి చేసుకున్నాడని తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు కేవలం 17 శాతానికే కుదించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు వెన్నుపోటు పొడిచారని కేటీఆర్ మండిపడ్డారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యేనని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా సాయి ఈశ్వర్ మరణానికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కులగణనను మొదలుకుని న్యాయస్థానాల్లో నిలబడని జీవోల దాకా కాంగ్రెస్ ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా కామారెడ్డి డిక్లరేషన్‌కు సమాధి కట్టిందని కేటీఆర్ అన్నారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి ఆడిన రాక్షస రాజకీయ క్రీడలో తమ్ముడు సాయి ఈశ్వర్ బలైపోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. బీసీ బిడ్డ ఆత్మబలిదానానికి కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీసీ సమాజం ఎన్నటికీ క్షమించదని తెలిపారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్య అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి అధికార దాహానికి బలైన ప్రాణం ఇది అని పేర్కొన్నారు. సాయి ఈశ్వర్ ఆత్మకు శాంతి కూరాలని ఆ దేవుడిని హరీశ్‌రావు ప్రార్థించారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని, రూ. 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని సాయి ఈశ్వర్ ఇటీవల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తీన్మార్ మల్లన్నను కలవడానికి వెళ్లిన సాయిఈశ్వర్ గురువారం సాయంత్రం.. ఆయన ఆఫీసు ముందు పెట్రోల్ పోసుకుని నిప్పటించుకున్నాడు. ఇది గమనించిన స్థానికులు ÷రిరజన్, పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్న వారు మంటలను ఆర్పివేసి సాయిఈశ్వర్‌ను గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడే పరిస్థితి విషమించడంతో శుక్రవారం సాయిఈశ్వర్ ప్రాణాలు కోల్పోయాడు.

## సాయి ఈశ్వరు కుటంబానికి మాజీమంత్రుల పరామర్శ

### 50 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్





హైదరాబాద , అక్షరకలం ప్రతినిధి

రిజర్వేషన్ల పరంగా బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడి గాంధీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సాయి ఈశ్వర్ మరణించడంపై మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వీరు ఆస్పత్రిలో అంతకుముందు పరామర్శించారు. ఆయన కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. సాయి ఈశ్వర్‌కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. అయితే చికిత్స పొందుతూ మరణించాడు. అనంతరం మాజీ మంత్రులు మీడియాతో మాట్లాడుతూ.. సాయి ఈశ్వర్ కుటుంబానికి ప్రభుత్వం రూ. 50 లక్షల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్ మిమ్మల్ని ఎవరు అడిగారని ప్రశ్నించారు. 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ సర్కార్ మోసం చేసిందని అన్నారు. అధికార పార్టీ నేతల దౌర్జన్యాలకు నిర్మల్ జిల్లాలో సర్పంచ్ అభ్యర్థి భర్త రవీందర్ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. నల్లగొండ జిల్లాలో సర్పంచ్ అభ్యర్థి భర్తను మంత్రి కోమటిరెడ్డి అనుచరులు కిడ్నాప్ చేసి మూత్రం తాగించారని పేర్కొన్నారు. జనాభాలో సగభాగం ఉన్న బీసీలు ఏకమై ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని హెచ్చరించారు. బీసీ బిడ్డలు ఆవేశాలకు గురై బలవన్మరణాలకు పాల్పడవొద్దని కోరారు.

## గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావాలి

### సందేశం పంపిన సోనియాగాంధీ

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ అభివృద్ధిలో రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కీలక పాత్ర పోషించ నుందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ సోనియాగాంధీ సందేశం పంపించారు. డిసెంబర్ 8,9 తేదీల్లో సమ్మిట్ జరుగనుంది. ఇటీవలే సిఎం రేంవత్ కాంగ్రెస్ అగ్రనేతలకు ఆహ్వానాలు అందించారు. ఈ క్రమంలో సోనియా శుభాకాంక్షలు తెలుపుతూ సందేశం పంపడం విశేషం.



రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, ప్రణాళికల్లో భాగస్వాములు కావాలనుకునే వారికి ఈ సదస్సు వేదికగా నిలుస్తుందన్నారు. అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ వ్యవసాయాభివృద్ధి ప్రాజెక్టులకు సమ ప్రాధాన్యం ఇచ్చేలా మూడంచెల వ్యూహంతో తెలంగాణ ముందుకు సాగుతోందని సోనియా తన సందేశంలో పేర్కొన్నారు. తెలంగాణలోని మానవ, సహజ వనరులు, ప్రజల వ్యాపార, సాంకేతిక నైపుణ్యాలు, అంతర్జాతీయ ప్రతిభ అభివృద్ధికి సమ్మిట్ మరింత తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ నెల 8, 9వ తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించనున్నందుకు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోనియాగాంధీ అభినందనలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి సీఎం చేస్తున్న కృషి విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షించారు. సదస్సులో పాల్గొననున్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## నామినేషన్ల తీరును పరిశీలించిన అబ్జర్వర్

మెదక్, అక్షరకలం ప్రతినిధి

నామినేషన్ల నిర్వహణపై సంబంధిత అధికారులు మరింత శ్రద్ధ వహించాలని రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ భారతి లక్‌పతి నాయక్ అన్నారు. మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలో పంచాయతీ ఎన్నికల మూడో విడత నామినేషన్ల చివరి రోజు శుక్రవారం రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు భారతి లక్‌పతి నాయక్ ఆకస్మికంగా పరిశీలించారు.కౌంటర్ల వద్ద నామినేషన్ ప్రక్రియను గమనించిన ఆమె, ఎన్నికల అధికారులతో మాట్లాడుతూ ఇప్పటివరకు వచ్చిన నామినేషన్ల సంఖ్య ఎంత, అభ్యర్థులకు టోకెన్ విధానం ఎలా అమలు చేస్తున్నారని, పత్రాల పరిశీలన ఎలా జరుగుతుందో వివరంగా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా, అభ్యర్థులు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలపై కూడా ఆరా తీశారు. ఎన్నికల నిర్వహణలో మరింత శ్రద్ధ వహించాలని ఆమె ఆదేశించారు. ఆమె వెంట ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తహసీల్దార్ కమలాద్రి, డియస్‌పి నరేందర్ గౌడ్, సీఐ రంగా కృష్ణ, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, ఎంపీఓ తిరుపతి రెడ్డి, ఎస్సై మధుకర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆర్‌బిఐ మరోమారు కీలక నిర్ణయం

## స్వల్పంగా పెరిగిన బంగారం ధరలు



**న్యూఢిల్లీ,**

మగువలకు బంగారం ధరలు మళ్లీ షాకిచ్చాయి. నిన్న స్వల్పంగా తగ్గిన ధరలు.. శుక్రవారంమళ్లీ పెరిగిపోయాయి. రోజుకోలాగా బంగారం ధరలు హెచ్చు తగ్గులు అవుతున్నాయి. శుక్రవారం తులం గోల్డ్‌పై రూ.270 పెరగగా.. సిల్వర్ ధర మాత్రం దిగొచ్చింది. ఏకంగా రూ.4,000 తగ్గింది.బులియన్ మార్కెట్‌లో ఈరోజు 24 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ.270 పెరిగి రూ.1,29, 930 దగ్గర ట్రేడ్ అవుతుండగా.. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ.250 పెరిగి రూ.1,19,100 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.210 పెరిగి రూ.97, 450 దగ్గర ట్రేడ్ అవుతోంది.వెండి ధర మాత్రం ఈరోజు భారీ ఉపశమనం కలిగింది. ఈరోజు బులియన్ మార్కెట్‌లో కిలో వెండిపై రూ.4,000 తగ్గి రూ.1,87, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది. చెన్నై, హైదరాబాద్‌లో మాత్రం రూ.1,96,000 దగ్గర అమ్ముడవుతోంది. ఇక ఢిల్లీ, ముంబై, కోల్‌కతాలో మాత్రం కిలో వెండి రూ.1,87,000 దగ్గర ట్రేడ్ అవుతోంది.

## విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ అవినీతిపై స్పందించాలి

### పార్లమెంట్ సమావేశాల్లో దీనిపై చర్చించాలి

### సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింగరావు డిమాండ్

**విశాఖపట్టణం,**

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లో జరుగుతున్న అవినీతిపై కేంద్ర ఉక్కు శాఖ మంత్రి స్పందించాలని, ఈ అవినీతి వ్యవహారంపై ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో చర్చించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు డిమాండ్ చేశారు. గురువారం జగదాంబ జంక్షన్ లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, విశాఖ స్టీల్ ఎ÷–లాంట్ కు నాసిరకం ముడి సరుకు సరఫరా చేశారని, ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందన్నారు. అవినీతికి పాల్పడిన వారిపై తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వ్యవహారంలో స్టీల్ ఎ÷–లాంట్ సిఎండి గా వ్యవహరిస్తున్న అధికారి పాత్ర ఉందని ఆరోపించారు. స్టీల్ ఎ÷–లాంట్ కు నాసిరకం బొగ్గు సరఫరా చేశారని, ఇందువల్ల కర్మాగారానికి నష్టాలు వస్తున్నాయన్నారు. ఇది మాత్రమే కాకుండా దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్టీల్ కర్మాగారాలకు సొంత గనులు ఉన్నాయన్నారు. అటువంటప్పుడు ప్రభుత్వ రంగంలోని విశాఖ స్టీల్ ఎ÷–లాంట్ కు సొంత గనులు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. ఈ ఏడాది జూన్ వరకు స్టీల్ ఎ÷–లాంట్ కు లాభాలు వచ్చాయన్నారు. ఆ తర్వాత నష్టాలు రావడానికి కారణం సిఎండి వ్యవహార శైలి అని విమర్శించారు. కేంద్ర స్టీల్ శాఖ మంత్రి విశాఖ స్టీల్ ఎ÷–లాంట్ ను సందర్శించాలని, నిజా నిజాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. స్టీల్ ఉత్పత్తికి కార్మికుల జీతాలకు లింకు పెడుతూ ఇచ్చిన సర్క్యులర్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్టీల్ ఎ÷–లాంట్ లో అవినీతి తారాస్థాయికి చేరిందన్నారు. స్టీల్ ఎ÷–లాంట్ ను ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు అప్పగించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ఇదే వైఖరిని కొనసాగిస్తే స్టీల్ ఎ÷–లాంట్ ను రక్షించుకోవడానికి రాష్ట్రస్థాయిలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె. లోకనాథం, సిఐటియు రాష్ట్ర నాయకులు ఎం. జగ్గు నాయుడు, విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ కె ఎస్ వి కుమార్, ఉపాధ్యక్షులు పి.మణి,కె.ఎం కుమార మంగళం, ఎం.సుబ్బారావు,కోశాధికారి ఎస్. జ్యోతీశ్వరరావు, కార్యదర్శులు పి. వెంకటరావు,ఆర్.లక్ష్మణ్ మూర్తి, పి.పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి రెండో విడత ల్యాండ్ పూలింగ్

### 2500 ఎకరాలలో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు

### యండ్రాయిలో గ్రామసభలో రైతులతో ముఖాముఖిలో నారాయణ

**పల్నాడు,**

అమరావతి కోసం రెండో విడత ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. ఇందులో భాగంగా అమరావతి మండలం యండ్రాయిలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. రెండో విడతలో అమరావతి మండలంలో నాలుగు గ్రామాలకు చెందిన రైతుల నుంచి అధికారులు భూమిని సేకరించనున్నారు. ముందుగా యండ్రాయి గ్రామంలో ల్యాండ్ పూలింగ్ ప్రక్రియను అధికారులు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా అమరావతి కోసం యండ్రాయి రైతు నంబూరి బలరాం 4 ఎకరాల భూమిని ఇచ్చారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సమక్షంలో మంత్రి నారాయణకు పొలం పత్రాలను రైతు నంబూరి అందజేశారు. గత వైసీపీ ప్రభుత్వం గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడంతో రాజధాని నిర్మాణం ఆలస్యమైందని ఈ సందర్భంగా మంత్రి నారాయణ విమర్శించారు. గుత్తేదారులకు చెల్లించాల్సిన బకాయిలు ఇచ్చి మళ్లీ రాజధాని పనులు ప్రారంభించే సమయానికి వర్షాలు ముంచెత్తాయని తెలిపారు. అంతర్జాతీయ రాజధాని నిర్మాణంలో భాగంగా స్మార్ట్ ఇండస్ట్రీలు, ఇంటర్నేషనల్ విమానాశ్రయం, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని అన్నారు.

## ఘనంగా కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర

**కోనసీమ,**

ఆలమూరు మండలంలోని చెముడులంక గ్రామ దేవత కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గరగ నృత్యాలు, వివిధ రకాల శక్తి వేషధారణలు, డప్పు వాయిద్యాలు, బాణసంచా కాల్పుల మధ్య సాగే జాతర మహోత్సవంకు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. జాతీయ రహదారిని ఆనుకొని ఈ ఉత్సవాలు జరగనున్నందున ఎలాంటి ప్రమాదాలు జరగకుండా స్థానిక ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో ఏటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక పోలీసు బందోబస్తు నిర్వహించారు. అలాగే జాతర సందర్భంగా ఆలయ పరిసరాలను విద్యుత్ అలంకరణతో ఆలయ కమిటీ వారు తీర్చిదిద్దారు. గురువారం అమ్మవారి తీర్థ మహోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నం, నేతలు నాగిరెడ్డి సత్యానందం, కొత్తపల్లి రాంబాబు, సిరంగుల సతీష్, అడబాల వీర్రాజు, గుండుమల్ల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## రెపోరేటును మరో 25 బేసిన్ పాట్లు తగ్గింపు తాజా నిర్ణయంతో తగ్గనున్న రుణాల వడ్డీలు

**ముంబై,**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి శుభవార్త ప్రకటించింది. కీలక వడ్డీ రేట్లను మరో 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గిస్తున్నట్టు పేర్కొంది. దీంతో రెపో రేటు 5.25 శాతానికి దిగొచ్చింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. అయితే.. ఈ ఏడాదిలో ఇప్పటికే వడ్డీ రేట్లపై ఆర్బీఐ ట్రిపుల్ బొనాంజా ప్రకటించింది. ఫిబ్రవరి, ఏప్రిల్ నెలల్లో కీలక వడ్డీరేట్లపై 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. ఆ తర్వాత జూన్ నెలలో మరోసారి ఏకంగా 50 పాయింట్ల మేర కోత విధించింది. దీంతో 2025 ఏడాదిలోనే మొత్తం రెపో రేటు 1.25 మేర తగ్గింది. మొత్తంగా ఏడాది ముగింపు దశలో కొనసాగుతున్నప్పటికీ ద్రవ్యోల్బణం కనిష్ఠ స్థాయికి పడిపోవడం, వృద్ధిరేటు పెరగడంతో రేట్ల కోత చేపట్టినట్లు మల్హోత్రా వెల్లడించారు. వడ్డీ రేట్లను తగ్గించడంతో గృహ, వాహన రుణ గ్రహీతలకు మరికొంత ఉపశమనం లభించినట్లయ్యింది. జీఎస్టీ హేతుబద్ధీకరణతో కొనుగోళ్లు పెరగడంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 8.2శాతం వృద్ధి నమోదైంది. దీంతో 2025–26 ఆర్థిక సంవత్సరానికి గానూ వృద్ధి రేటు అంచనాలను 6.8 శాతం నుంచి 7.3 శాతానికి పెంచుతున్నాం. ద్రవ్యోల్బణం కూడా





ఈ ఏడాది ఇప్పటికే వడ్డీ రేట్లపై ట్రిపుల్ బొనాంజా ప్రకటించిన ఆర్‌బీఐ.. మరోసారి గుడ్‌న్యూస్ చెప్పింది. దీంతో రెపో రేటు 5.25 శాతానికి దిగొచ్చింది. రూపాయి పతనం

తగ్గుముఖం పట్టింది. అందువల్ల ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణం అంచనాలను 2.6శాతం నుంచి 2 శాతానికి తగ్గిస్తున్నాం అని ఆర్‌బిఐ గవర్నర్ వివరించారు. రూ.1 లక్ష కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీస్‌ల విక్రయాల కోసం ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్‌ను నిర్వహించాలని నిర్ణయించాం. విదేశీ మారక నిల్వలు 686 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. రాబోయే 11 నెలల వరకు దిగుమతులకు ఇవి ఉపయోగపడతాయి. తాజాగా రెపో రేటును 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గడంతో 5.50 శాతంగా ఉన్న రెపో రేటు 5.25 శాతానికి దిగొచ్చింది. దీంతో వడ్డీ రేట్ల తగ్గింపుతో దేశ వ్యాప్తంగా బ్యాంకులు తమ లోన్ వడ్డీ రేట్లను త్వరలోనే సవరించనున్నాయి. ఫలితంగా.. హోమ్ లోన్, కారు లోన్, పర్సనల్ లోన్‌లపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశముంది. ఇది సామాన్యుడికి గొప్ప ఊరట కలిగించే నిర్ణయమని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. ఆర్బీఐ తాజా నిర్ణయంతో హోమ్ లోన్ ఖాతాదారుల చెల్లింపు విధానం ఎలా ఉంటుందో ఓసారి పరిశీలిస్తే.. 8.5 శాతం వడ్డీ రేటుతో 15 ఏళ్లు, 20 ఏళ్లు, 25 ఏళ్ల చొప్పున కట్టేందుకు తీసుకున్న లోన్.. 25 బేసిస్ పాయింట్ల రెపో రేటు తగ్గింపుతో 8.25 శాతం వడ్డీతో కట్టాల్సి ఉంటుంది. రూ.25 లక్షలు హోమ్ లోన్ 15 ఏళ్ల కాల పరిమితితో తీసుకున్నట్టయితే గతంలో 8.5 శాతం వడ్డీతో రూ.24,254 ఈఎంఐ కట్టాల్సి ఉండేది. కానీ, ప్రస్తుతం.. 8.25 శాతం వడ్డీతో రూ.24,254 ఈఎంఐ చెల్లిస్తే చాలు. ఇలా మొత్తం కాల పరిమితిలో రూ.65,696 ఆదా చేసుకునేందుకు వెసులుబాటు ఏర్పడింది. ఇదే రూ.25 లక్షల మొత్తాన్ని 20 ఏళ్ల కాల పరిమితికి తీసుకున్నట్టయితే.. గతంలో రూ.21,696 ఈఎంఐ కట్టాల్సి ఉండగా.. తాజాగా రూ.21,302 పే చేస్తే సరిపోతుంది. ఇలా మొత్తమ్మీద రూ.94,545 సొమ్ము ఆదా అవనుంది. ఇంతే రూ.25 లక్షల మొత్తాన్ని 25 ఏళ్ల కాల పరిమితికి తీసుకున్నట్టయితే రూ.20,131 చొప్పున కాకుండా రూ.19,711 కట్టాల్సి ఉంటుంది. ఫలితంగా రూ.1,25,827 ఆదా అవుతుంది.ఇక 30 ఏళ్లకు రూ.19,223 ఈఎంఐ కట్టే రుణ గ్రహీతలు రూ.18,782 చొప్పున చెల్లించడం వల్ల రూ.1,58,822 మొత్తం తగ్గించబడుతుంది. రూ.50 లక్షల రుణానికి ప్రస్తుతం రూ.43,391 ఈఎంఐతో కట్టాల్సిన వారు.. తాజా తగ్గింపుతో రూ.42,603(8.25 శాతం వడ్డీ రేటు ప్రకారం) చొప్పున చెల్లిస్తూ 20 ఏళ్లకు రూ.1,89,091 ఆదా చేస్తారు. రూ.75 లక్షల రుణం తీసుకున్న వారు ప్రస్తుతం రూ.60,392 ఈఎంఐ ద్వారా చెల్లించేవారు తగ్గింపు తర్వాత రూ.59,134 పే చేయాల్సి ఉంటుంది. ఇలా వీరికి 25 ఏళ్లలో రూ.3,77,481 నగదు ఆదా అవుతుంది. రూ.1 కోటి రుణ గ్రహీతలు.. రూ.76,891 చొప్పున ప్రస్తుతం ఈఎంఐ ద్వారా చెల్లిస్తుండగా.. సవరించబోయే వడ్డీ రేట్ల ప్రకారం రూ.75,127 కట్టాల్సి ఉంటుంది. ఇలా వీరు 30 ఏళ్లలో రూ.6,35,287 సొమ్మును ఆదా చేసుకున్నట్టవుతుంది. రెపో రేటు తగ్గింపుతో ఫ్లోటింగ్ రేట్ లోన్ రుణాలు తీసుకున్న వారు వెంటనే ఈ ప్రయోజనాన్ని పొందుతారు. అనగా 2019 అక్టోబర్ 01 తర్వాత బ్యాంకు నుంచి లోన్ పొందిన కస్టమర్లు. ఈ గృహ రుణాల్లో చాలా వరకూ రెపో రేటుకు అనుసంధానమై ఉంటాయి. కాబట్టి ఆర్బీఐ రెపో రేటును తగ్గించినప్పుడు.. ఆయా బ్యాంకులు వెంటనే వడ్డీ రేట్లను సవరిస్తాయి. దీంతో హోమ్ లోన్ల తగ్గింపులు వెంటనే అమల్లోకి వస్తాయి.

## శ్రీలంకను కుదిపేసిన దిత్వా తుఫాన్

### ఇప్పటి వరకూ 486 మంది మృత్యువాత

### సుమారు 341 మంది ఆచూకీ గల్లంతు




**కొలంబో,**

దిత్వా తుఫాన్ ద్వీప దేశం శ్రీలంకను భారీగా కుదిపేసింది. తుఫాను బీభత్సానికి కుండపోత వర్షాలు కురిశాయి. దీంతో ఎక్కడికక్కడ వరదలు సంభవించాయి. ఇళ్లు కూలిపోయాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. అనేక పట్టణాలు పూర్తిగా నీట మునిగాయి. వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. శ్రీలంక విపత్తు నిర్వహణ కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం.. 20 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. రోడ్లు,




వంతెనలు కొట్టుకుపోవడంతో జనజీవనం స్తంభించింది. దిత్వా తుఫాను బీభత్సానికి భారీగా ఆస్తి ప్రాణ నష్టం సంభవించింది. నవంబర్ 16 నుంచి ఇప్పటి వరకూ 486 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 341 మంది ఆచూకీ గల్లంతయింది. ఈ సంక్షోభ సమయంలో భారత దేశం శ్రీలంకకు అండగా నిలుస్తోంది. 'ఆపరేషన్ సాగర్ బంధు' పేరుతో మానవతా సాయాన్ని అందజేస్తోంది. జాతీయ విపత్తు స్పందన దళం , భారత వాయు సేన ప్రజల ప్రాణాలను కాపాడుతున్నాయి.

## పలు రోజుల్లో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

### రద్దీ దృష్ట్యా టిటిడి కీలక నిర్ణయం

**తిరుమల,**

తిరుమల తిరుపతి దేవస్థానం మరో కీలక నిర్ణయం తీసుకుంది. వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడానికి భక్తులు భారీగా తరలి వస్తున్నారు. శ్రీవారి దర్శనానికి సుమారుగా 15 గంటల సమయం పడుతోంది. భక్తుల రద్దీ, పర్వ దినాల నేపథ్యంలో డిసెంబరు, జనవరిలో పలు రోజులు వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసింది. ఈ మేరకు టీటీడీ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. డిసెంబరు 23వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, వైకుంఠ ఏకాదశి నేపథ్యంలో డిసెంబరు 29, 30వ తేదీల నుంచి జనవరి 8వ తేదీ వరకు వీఐపీ బ్రేక్ దర్శనాలను నిలిపివేసింది. అలాగే జనవరి 25వ తేదీన రథసప్తమి దృష్ట్యా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ రోజుల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖల స్వీకరణ రద్దు చేసినట్లు టీటీడీ స్పష్టం చేసింది. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని సూచించింది.

## కల్తీ నెయ్యి, పరకామణి దొంగతనంపై చర్చ చేద్దామా?

### వైసిపి అధినేత జగన్‌కు భాను ప్రకాశ్ రెడ్డి సవాల్

**తిరుపతి**

కల్తీ నెయ్యి, పరకామణి దొంగతనంపై ఎలాంటి చర్చకైనా సిద్ధమని టీటీడీ పాలక మండలి సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి సవాల్ చేశారు. శ్రీవారి ఆలయంలో జరిగిన వ్యవహారంపై జగన్ ఎగతాళిగా ఎలా మాట్లాడుతారని ధ్వజమెత్తారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి భానుప్రకాశ్ రెడ్డి గట్టిగా సమాధానం ఇచ్చారు. మీ దేవుడు విషయంలో ఇలాగే వ్యవహరిస్తారా..? అని ప్రశ్నించారు. పరకామణిలో జరిగిన దొంగతనాన్ని వెనుకేసుకురావడం జగన్‌కు తగదని చెప్పుకొచ్చారు. శుక్రవారం తిరుపతి వేదికగా భానుప్రకాశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. వేంకటేశ్వరస్వామితో తాము రాజకీయం చేయడం లేదని... వైసీపీ ప్రభుత్వంలోనే దేవుడును రాజకీయంగా వాడుకున్నారని ఆరోపించారు. కల్తీ నెయ్యి విచారణలో దర్యాప్తు జరుగుతోందని.. అన్ని వాస్తవాలు బయటకు వస్తాయని చెప్పుకొచ్చారు. స్వామి వారికి నిత్యం భక్తులు దర్శనం తర్వాత కానుకలు సమర్పిస్తారని తెలిపారు. పరకామణి గురించి జగన్ చులకనగా మాట్లాడటం తగదని పేర్కొన్నారు. శ్రీవారి ఖజానాలో దొంగతనం జరిగితే చిన్న చోరీ అని ఎలా అంటారని ప్రశ్నించారు. హిందువుల మనసు గాయపడే విధంగా జగన్ మాట్లాడారని భానుప్రకాశ్ రెడ్డి ఫైర్ అయ్యారు. పరకామణి చోరీ తర్వాత జరిగిన పరిణామంలో జగన్‌కు కూడా వాటా ఉందా అని ప్రశ్నించారు. ఇక నుంచి దొంగతనాలు చేసిన వారు కూడా ఆయన వద్దకు పోతే రాజీ చేయిస్తారా అని ఎద్దేవా చేశారు. ప్రజా నాయకుడు ఇలాంటి మాటలు మాట్లాడుతారా అన్గ ÷ర్ అయ్యారు. జగన్‌కు ఇందులో వాటా ఉండబట్టే రాజీ జరిగిందని అర్థమవుతోందని ఆరోపించారు. దేవుడును అడ్డం పెట్టుకునే రాజకీయాలు తాము చేయమని స్పష్టం చేశారు. వైవీ సుబ్బారెడ్డి గోపూజ చేస్తారని చెబుతున్నారని.. మరీ కల్తీ నెయ్యి వాడినప్పుడు ఎందుకు స్పందించలేదని నిలదీశారు. సిట్ అధికారులను విమర్శించడం సరికాదని అన్నారు. పోలీస్ అధికారులకు వెంటనే జగన్ క్షమాపణ చెప్పాలని భానుప్రకాశ్ రెడ్డి డిమాండ్ చేశారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# సవాల్ విసురుతున్న గంజాయి మాఫియా !

గంజాయి మాఫియా విజృంభిస్తోంది. తాజాగా నెల్లూరు జిల్లాలో గంజాయి మాఫియా గ్యాంగ్ ఘాతుకానికి కొట్టాచిట్టం పెంచలయ్య బలయ్యారు. ఇది ఆరంభం మాత్రమే. ఎందుకంటే ఇప్పటి వరకు గంజాయి మాఫియా పట్టుబడడం లేదా తప్పించుకోవడం మాత్రమే చూశాం. ఇక హత్యలకు సంకేతం అన్నట్లుగా పెంచలయ్య మర్డర్‌ను భావించాలి. పెంచలయ్యను చంపిన దుర్మార్గులను వారి వెనుకనున్న డాన్‌లపైన దృష్టి పెట్టాల్సి ఉంది. ఈ విషయంలో ఎపి ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి. ఎందుకంటే గంజాయి చాపకింద నీరులా ప్రవహిస్తోంది.కాసులు కురిపించడంతో పలువురు దీనికి ఆకర్శితులై కుటీరపరిశ్రమగా వాడుకుంటున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇది బాగా విస్తరించింది. అన్ని ప్రాంతాలలో విచ్చలవిడిగా గంజాయిని సరఫరా చేస్తున్నారు. దీనితో విద్యార్థులు యువత చెడుదారి పడుతున్నారు. డ్రగ్స్ మాఫియాల వెనక రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీల నాయకుల అండదండలు ఉన్నాయన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. వారిపై ఉక్కుపాదం మోపి, తక్షణం డ్రగ్స్, గంజాయి తదిర మాఫియాలను నిర్మూలించాల్సి ఉంది. ఎందుకంటే మద్యం, గంజాయి, డ్రగ్స్ మాఫియాలను అరికట్టకపోతే సమాజం దారి తప్పుతుంది. పాలకులు ఎంతసేపు పెన్షన్ల పంపిణీ, బియ్యం పంపిణీలపై దృష్టి పెట్టడం మానాలి. హెలికాప్టర్లు వేసుకుని ఊరేగడం మానాలి. హెలికాప్టర్, విమానాల్లో తిరగడానికి వందల కోట్లు తగలేస్తున్నారు. ఆ డబ్బులను మాఫియాలను అరికట్టేందుకు వినియోగించాలి. ప్రజా చైతన్య కార్యక్రమాలను చేపట్టాలి. విశాఖ,మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి విచ్చలవిడిగా సాగవుతోంది. అక్కడ నుంచి జిల్లాలోకి అక్రమంగా గంజాయి రవాణా అవుతోంది. ముఖ్యంగా ఒడిశా, అల్లూరి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల నుంచి ఎక్కువగా వస్తోంది. మారేడుమిల్లి, రంపచోడవరం మీదుగా జగ్గంపేటకు గంజాయి రావాణా సాగుతోంది. అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు గుట్టుచప్పుడు కాకుండా ఎగుమతి అవుతోంది. ఇటీవల తెలంగాణలో కూడా విచ్చల విడిగా గంజాయి ప ట్టుబడుతోంది. అయితే పట్టుబడుతున్న గంజాయి లేదా డ్రగ్స్ కొంత మాత్రమే. ఇప్పటికే అది గుట్టుచప్పుడు కాకుండా రవాణా అవుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వాలు తలచుకుని గట్టిగా చర్యలు తీసుకుంటే దీనిని అరికట్టవచ్చు. మొగ్గలోనే దీనిని తుంచివేయాలి. ఈగిల్ టీమ్‌లకు మరింత బలగాలను ఇచ్చి అదేపిగా తనిఖీలు చేపట్టాలి. ఎక్కడెక్కడ పండిస్తున్నారో గుర్తించి ధ్వంసం చేయాలి. అయితే పోలీసులు నిఘా పెట్టి అరెస్టులు చేస్తున్నా గంజాయి రవాణా మాత్రం ఆగట్లేదన్న ఆరోపణలే ఎక్కువగా ఉన్నాయి. ప్రధానంగా నగరాల్లో విద్యార్థులు, యువతను టార్గెట్ చేస్తున్నారు. అందుకే పట్టణ ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. యువత, విద్యార్థులనే గంజాయి మాఫియా టార్గెట్ చేసుకుంటోంది. ఒంటరిగా, జులాయిలా తిరిగే యువకులను రవాణాకు ఉపయోగించుకుంటోంది. గంజాయిని చిన్నచిన్న పొట్లాలు, లిక్విడ్, చాక్లెట్లుగా మార్చి యువతకు, విద్యార్థులకు అమ్ముతున్నారు. ఎక్కువగా ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల యువతనే వీరు లక్ష్యంగా చేసుకుని అమ్మకాలు సాగిస్తున్నారు. ఇటీవల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పలు సందర్భాల్లో ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు గంజాయి సేవిస్తూ పోలీసులకు చిక్కారు. కొన్నిచోట్ల రాజకీయ పలుకుబడితో కేసు నుంచి వారు తప్పించుకున్నారు. ఇలాంటి ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. గత జగన్ ప్రభుత్వ హయాంలో గంజాయి విక్రయాలు యథేచ్ఛగా సాగాయి. ప్రస్తుత ప్రభుత్వ హయాం లోనూ పరిస్థితిలో పెద్దగా మార్పు కానరావడంలేదు. మేము అధికారంలోకొస్తే గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపుతాం అని టిడిపి అధినేత చంద్రబాబు చెప్పుకొచ్చారు. అధికారంలోకొచ్చి ఏడాదిన్నర అయినా గంజాయికి అడ్డుకట్ట పడడంలేదు. గత ప్రభుత్వం లో మాదక ద్రవ్యాలు, గంజాయి రాష్ట్రమంతటా పాకాయి. వాటి మూలాలను గుర్తించి నివారించాలి. యువతను గంజాయి మత్తు నుంచి బయటకు తీసుకురావాలి. మాదకద్రవ్యరహిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించాలి. ఇప్పటికీ గంజాయి మాఫియా రెచ్చిపోతోందనే విమర్శలు ఉన్నాయి. ఇందుకు పాలకపక్షం లోని కొందరి అండదండలే కారణమని ప్రచారం జరుగుతోంది. తాజాగా నెల్లూరు ఘటన దీనికి పరాకాష్టగా చూడాలి. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న పెంచలయ్యను దారుణంగా హత్య చేయడం దారుణంకాక మరోటి కాదు. ఈ ఘటనతో స్థానికుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ప్రధాన హంతకుడు జేమ్స్ ఇంటిని వారు దగ్ధం చేశారు. నెల్లూరు నగరంలోని అయ్యప్పగుడి ప్రాంతంలోని ఆర్‌డిటి కాలనీలో పెంచలయ్య ఉంటున్న వీధిలోనే జేమ్స్ కుటుంబం ఉంటోంది. జేమ్స్ అక్క అరవ కామాక్షి గంజాయి, మాదక ద్రవ్యాలు, దొంగతనాలకు యువకుల ను ప్రోత్సహిస్తోంది. ఈ నేపథ్యంలో పెంచలయ్య తన స్నేహితులతో కలిసి గంజాయి అమ్మకాలు, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. కామాక్షి తమ కాలనీకి రావద్దంటూ స్థానికులు నిర్ణయం చేశారు. దీంతో, కక్ష పెంచుకున్న జేమ్స్ మరికొందరితో కలిసి పెంచలయ్య ను హత్య చేశారని స్థానికులు చెబుతున్నారు.




గంజాయిని అమ్మవద్దంటే చంపేస్తారా? అంటూ స్థానిక మహిళలు, యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్లో చైతన్యం తీసుకుని వస్తే వారే దీనిపై పోరాడుతారు. వారే సమాచారం ఇస్తారు. ఇక తెలంగాణలోనూ ఇటీవల ఈగిల్ టీమ్ దాడులు పెంచింది. పెద్ద ఎత్తున దాడులు చేస్తూనే ఉంది. ఇటీవల ఢిల్లీలో కూడా దాడులు చేసింది. అయినా మత్తు మాఫియాదే పైచేయి అవుతోంది. దీనిని కఠినంగా అణచివేయాలి. అందకు చిత్తశుద్ధితో కృషి చేయాలి. రవాణా జరుగుతున్న తీరును గుర్తించి మాటువేయాలి. విశాఖ నుంచి గంజాయి సరఫరా అవుతోంది. భద్రాచలం ఏజెన్సీ నుంచి కూడా వస్తోంది. ఈ రెండు ప్రాంతాల్లో గజాయి తోటలను ధ్వంసం చేస్తూ పోవాలి. అప్పుడే కొంతలో కొంతయినా విజయం సాధించవచ్చు.

## ఐటిడిఎ పల్స్ యాప్ ద్వారా విద్యార్థులకు అందించే పౌష్టిక ఆహారంపై పర్యవేక్షణ

**ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 05:**



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఎ) పరిధిలో గల 4 జిల్లాలు ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కొమరంభీమ్ ఆసిఫాబాద్ లలోని గిరిజన పాఠశాలలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అందిస్తున్న పౌష్టిక ఆహారంపై ఐటిడిఎ పల్స్ యాప్ ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు కామన్ డైట్ మెనూ సక్రమంగా అమలు చేయడానికి యాప్ ను ప్రారంభించడం చేయడం జరిగిందని, ఈ యాప్ ద్వారా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,వసతి గృహ సంక్షేమ అధికారులు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం ఫోటోలు యాప్ లో అప్ లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు. యాప్ ను ఉపయోగించి ఫొటోస్ అప్లోడ్ చేస్తున్నారని, ఈ ఫోటోలు, వివరాలను నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ యాప్ లో ఏవైనా సమస్యలు ఉన్నచో ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందని, ఆహారంలో నాణ్యత, పరిశుభ్రతను నిర్ధారించడానికి ఫోటోలను అప్లోడ్ చేసిన తర్వాత రోజు వారీగా ప్రాజెక్టు అధికారి పేషి స్వయంగా పర్యవేక్షిస్తుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు,వసతి గృహ సంక్షేమ అధికారులు ఎఐ ద్వారా అప్లోడ్ చేసిన ఆహార పదార్థాలు, నాణ్యతను పర్యవేక్షించడం జరుగుతుందని, వచ్చే విద్యా సంవత్సరం నుండి పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## కేకే 5 గని కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గని మేనేజర్ కు వినతి పత్రం**





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 05:**

జిల్లాలోని మందమర్రి ఏరియాలోని కేకే 5 గనిలో నెలకొన్న కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ అధ్యక్షతన గని మేనేజర్ శంభునాథ్ పాండే కు వినతి పత్రాన్ని అందజేసి, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి యూనియన్ బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, కార్మికులకు నాణ్యమైన హ్యాండ్ గ్లౌజులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాల చెట్టు జివిటిసి నుండి గని వరకు విపరీతమైన దుమ్ము ధూళితో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి, నీరు చల్లించాలన్నారు. చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, అర్హత గల ఉద్యోగులకు వెంటనే గరం కోట్లు అందజేయాలని తెలిపారు. గనిలో ఎన్నో సంవత్సరాలుగా ఎస్డిఎల్ యంత్రాలపై యాక్టింగ్ చేస్తున్న ఉద్యోగులకు పదోన్నతి కల్పించాలన్నారు. కార్మికులతో మోపుతున్న పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. పాల చెట్టు నుండి గని వరకు గుంతల మయంగా ఉన్నా రహదారికి మరమత్తులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, గని అసిస్టెంట్ పిట్ కార్యదర్శి ప్రేమ్ లాల్, నాయకులు సొట్ట కొండయ్య, జవ్వాజి శ్రీనివాస్, ఇప్ప నరేందర్, గుగులోతు రాంబాబు, గాజే హేమచందర్, భూక్య తిరుపతి, రవి లు పాల్గొన్నారు.

## వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ

**షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ప్రవేశపెట్టాం**

**జగన్ హయాంలో విద్యా వ్యవస్థను అస్థవ్యస్తం**

**లోకేశ్ ఏరికోరి విద్యాశాఖ తీసుకున్నాడు**

**బామిని పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో చంద్రబాబు**

**పార్వతీపురం**

చదువులో వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడానికి షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. జగన్ హయాంలో విద్యా వ్యవస్థను అస్థవ్యస్తం చేశారని.. ఆ పరిస్థితిని తమ ప్రభుత్వంలో చక్కదిద్దామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో స్పష్టమైన విధానంతో ముందుకెళ్తున్నామని వివరించారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చదివారని.. రాష్ట్రంలోని విద్యార్థులను కూడా అదే స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. లోకేశ్ కోసం తాను ఎప్పుడూ స్కూలుకు వెళ్లలేదని చెప్పుకొచ్చారు. ఏపీ విద్యశాఖలో నూతన ఒరవడి సృష్టిస్తానని లోకేశ్ అన్నారని.. ఈ విషయంలో తాను ఆశీర్వదించానని పేర్కొన్నారు. ఏపీ వ్యాప్తంగా పేరెంట్ టీచర్స్ మీటింగ్స్‌ను శుక్రవారం నిర్వహించారు. మన్యం జిల్లా బామినిలో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. తమ ప్రభుత్వంలో అత్యాధునిక విద్యను అందించడానికి కృషి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. ఆ దిశగా ఉపాధ్యాయుల్లో నైపుణ్యాలు పెంపొందించ డానికి విదేశాల్లో శిక్షణ ఇస్తున్నామని వివరించారు. వారి ద్వారా దశల వారిగా.. ఉపాధ్యాయులు అందరికీ.. ప్రపంచ స్థాయి విద్యపై శిక్షణ ఇస్తామని తెలిపారు. గతంలో ఉపాధ్యాయులను అనేక వేధింపులకు గురి చేశారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ ఉపాధ్యాయులను గౌరవించడమే ప్రథమ కర్తవ్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించటంతో పాటు పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతామని వ్యాఖ్యానించారు సీఎం చంద్రబాబు. కేంద్రంలో వికసిత్ భారత్ తీసుకువస్తే రాష్ట్రంలో స్వర్ణాంధ్రా నినాదంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో పిల్లలు, ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి, ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుతారని తాను ఆశిస్తున్నానని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో వినూత్నమైన మార్పులు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. ముస్తాబు కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి తీసుకువచ్చారని కొనియాడారు. ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్రంలో అన్ని పాఠశాలలు, కళాశాలల్లో తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ప్రస్తుతం వినూత్నమైన ఆలోచనలతో ముందుకెళ్తున్నారని.. నూతన ఆవిష్కరణలు రూపొందిస్తున్నారని ప్రశంసించారు. ఈ ఏడాది జనవరిలో స్టూడెంట్ ఇన్నోవేషన్ సమ్మిట్ నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విద్యార్థులు నైతిక విలువలు అలవర్చుకోవాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సూచించారు. పిల్లలు అంటే తనకు చాలా ఇష్టమని.. అందుకే సీఎం చంద్రబాబును అడిగి విద్యాశాఖను తీసుకున్నానని ప్రస్తావించారు. తనకు పేరెంట్స్ మీటింగ్స్ అంటే చాలా భయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రకేసరి విద్యార్థి దశను ప్రస్తావించారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా రచయిత కారా మాస్టరు (కాళీపట్నం రామారావు) సేవలను కొనియాడారు. తాను చదువుకున్నప్పుడు ఎప్పుడూ తన తల్లిదండ్రులు పేరెంట్స్ మీటింగ్‌కు రాలేదని చెప్పుకొచ్చారు. పిల్లలు, తల్లిదండ్రుల త్యాగాలను మరవకూడదని సూచించారు. తల్లి ప్రేమ, తండ్రి త్యాగం ఎంతో గొప్పదని చెప్పుకొచ్చారు. తల్లికి చెప్పలేని ఏ పని కూడా చేయకూడదని సూచించారు. మహిళలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు మంత్రి నారా లోకేశ్. పాఠ్యపుస్తకాల్లోనూ.. కవర్ పేజీల్లో ఎక్కడ కూడా మహిళలు ఇంటి పని చేస్తున్న చిత్రాలు ప్రచురించకుండా తగ్గించామని చెప్పుకొచ్చారు. 906 పాఠశాలల్లో అనేక విద్యా సంస్కరణలు తీసుకువచ్చామని వివరించారు. ఉపాధ్యాయుల బదిలీల్లో పారదర్శకత తీసుకువచ్చామని పేర్కొన్నారు. లీప్ యాప్ ద్వారా పిల్లల ప్రగతి, హాజరు, ఇతర విషయాలన్నీ తల్లిదండ్రులు తెలుసుకునే సదుపాయం కల్పించామని వివరించారు. 2029 నాటికి ఏపీలో విద్యావ్యవస్థను దేశంలోనే ప్రథమ స్థానానికి తీసుకువస్తానని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## ఢిల్లీ మున్సిపల్ ఉప ఎన్నికల్లో బిజెపి సత్తా

**12 స్థానాల్లో 7 గెలుపు..ఆప్‌కు 3 సీట్లు**

**కాంగ్రెస్, ఫార్వర్డ్ బ్లాక్‌కు చెరో సీటు**

**న్యూఢిల్లీ,**

ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ పైచేయి సాధించింది. 12 స్థానాల్లో 7 స్థానాలు గెలుచుకుంది. ఫిబ్రవరి అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన గెలుపును పదిలం చేసుకుంది. దశాబ్దానికి పైగా అధికారంలో కొనసాగి పది నెలల క్రితం అధికారాన్ని కోల్పోయిన ఆమ్ ఆద్మీ పార్టీ 3 సీట్లు గెలుచుకుని రెండో స్థానానికి పరిమితమైంది. కాంగ్రెస్ పార్టీ ఒక సీటును దక్కించుకోగా, మరో సీటును ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ గెలుచుకుంది. ఎంసీడీ ఉప ఎన్నికల్లో బీజేపీ ఏడు సీట్లు దక్కించుకున్నప్పటికీ మొత్తం 12 సీట్లలో ఇంతకుముందు 9 సీట్లు బీజేపీవే. ఇప్పుడు కోల్పోయిన రెండు సీట్లలో ఒక సీటు కాంగ్రెస్, మరొకటి ఏఐఎఫ్‌బీ చేజిక్కించుకున్నాయి. 2022లో జరిగిన పూర్తిస్థాయి ఎన్నికల్లో ఆప్ గెలుచుకున్న చాందినీచౌక్‌ను ఇప్పుడు బీజేపీకి చెందిన సుమన్ గుప్తా గెలుచుకోవడం ఆ పార్టీకి సానుకూల పరిణామం. 2022లో గెలుచుకున్న నరైన వార్డును తిరిగి ఆప్ నిలబెట్టుకుంది. బీజేపీ రెండు సీట్లు కోల్పోయినప్పటికీ ఎంసీడీలో ఆ పార్టీ ఆధిపత్యానికి ఢోకా లేదనే చెప్పాలి. మొత్తం 250 సీట్లలో బీజేపీకి ప్రస్తుతం 122 సీట్లు ఉండగా, ఆప్ 102 స్థానాలు కలిగి ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం తర్వాత ఎంసీడీ ఉప ఎన్నికలు రావడంతో ముఖ్యమంత్రి రేఖాగుప్తాకు ఇది పరీక్షగా అందరూ భావించారు. అయితే ఆమె సునాయాసంగా పరీక్షలో నెగ్గారు. ఆప్ ఢిల్లీ యూనిట్ బాధ్యతలు తీసుకున్న సౌరభ్ భరద్వాజ్‌కు కూడా ఇది తొలి ఎన్నికలే అయినప్పటికీ ఆయన కూడా ఎలాంటి సీటు కోల్పోకుండా ఎన్నికలను గ్టటెక్కించారని చెప్పవచ్చు. గ్రేటర్ కైలాశ్, షాలిమార్ బాగ్ బి, అశోక్ విహార్, చాందినీ చౌక్, చాందినీ మహల్, డిచావున్ కలాన్, నరైన, సంగమ్ విహార్ ఏ, దక్షిణ్ పురి, ముండ్కా, వినోద్ నగర్, ద్వారకా బి వార్డుల్లో ఈ ఉప ఎన్నికలు జరిగాయి. వార్డు కౌన్సిలర్లు అసెంబ్లీకి ఎన్నిక కావడంతో 11 వార్డులకు ఖాళీలు ఏర్పడ్డాయి. కాంగ్రెస్ పార్టీ సంగమ్ విహార్-ఏలో మాత్రమే గెలిచింది. ఆ పార్టీ అభ్యర్థి సురేష్ చౌదరికి 12,766 ఓట్లు పోలయ్యాయి. బీజేపీ అభ్యర్థికి 3,628 ఓట్లు వచ్చాయి. చాందినీ మహల్ వార్డును ఎఐఎఫ్‌బీ అభ్యర్థి మహమ్మద్ ఇమ్రాన్ గెలుచుకున్నారు. దక్షిణపురి,ముండ్కా, నరైనా వార్డులను ఆప్ గెలుచుకుంది. తక్కిన ఏడు వార్డుల్లోనే బీజేపీ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు.

## హిందువుల మనోభావాలు దెబ్బతీసిన జగన్

**పరకామణి చోరీపై చులకనగా మాట్లాడుతావా**

**వెంటనే క్షమాపణలు చెప్పాలన్న ఎమ్మెల్యే సోమిరెడ్డి**

**నెల్లూరు,**

గన్ అహంకారంతో మాట్లాడితే ఏ దేవుడు కూడా క్షమించరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హితవు పలికారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడినందుకు జగన్ వెంటనే క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై సోమిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నెల్లూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ అంటే అంత లోకువగా ఉందా అని ఫైర్ అయ్యారు. పరకామణి చోరీ కేసు విషయంలో అహకారంతో జగన్ మాట్లాడిన తీరును హిందూ సమాజం క్షమించదని వార్నింగ్ ఇచ్చారు. టీటీడీ హుండీ చోరీ చేస్తే తప్పేంటని అంటావా...? అని ఫైర్ అయ్యారు. పవిత్రమైన శ్రీవారి హుండీలో చేయి పెట్టినా తప్పు లేదన్నట్లుగా మాట్లాడుతావా...? అని మండిపడ్డారు. 'వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తర్వాత కోరికలు తీరిన భక్తులు తమ నగలను శ్రీవారికి సమర్పించుకుంటారని.. కానీ నువ్వు శ్రీవారినే నిలువు దోపిడీ చేసిన రకం. సీఎంగా ఉన్నప్పుడు శ్రీవారి విషయంలో నువ్వు అనేక పాపాలు చేశావు. ఆ పాపాలే శాపాలై నిన్ను 11 సీట్లకు పరిమితం చేసింది. అయినా ఇంకా విమర్శిస్తునే ఉన్నావు. శ్రీవారి హుండీ నుంచి రూపాయి తీసినా పాపమే... అలాంటింది పరకామణి చోరీ... ఏదో చిన్న చోరీ అంటావా..? నీకు ఎంత ధైర్యం. ఒకటి గుర్తుంచుకో.. నువ్వు చేసిన పాపాలకు ఎక్కడ దాకున్నా మీ దేవుడు కూడా అసహ్యించుకుంటారు. భగవంతుడి విషయంలో అహంకారపూరితంగా మాట్లాడిన నిన్ను మీ దేవుడు కూడా క్షమించరు. శ్రీవారి హుండీ విషయంలో జగన్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి. వైసీపీలోని హిందువులు, ముస్లింలు, క్రైస్త్రవులు కూడా మరో మతాన్ని విమర్శిస్తే సమర్థించరని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.

## గురువును దైవంగా భావించే సంస్కృతి మనది

**పల్నాడు,**

గురువును దైవంగా భావించే అరుదైన సంస్కృతి మనదని, తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయులే మనల్ని ఎక్కువగా ప్రభావితం చేస్తారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. చదువు చాలా బలమైన ఆయుధమని, లక్ష మెదల్లను కదిలించే శక్తి విద్యకు మాత్రమే సాధ్యమని అన్నారు. ఏ మాధ్యమంలో చదివామనేది ముఖ్యం కాదని.. విభిన్న అంశాలపై పట్టు సాధించడం ముఖ్యమని సూచించారు. అబ్దుల్ కలాం వంటి వారు తమిళ మాధ్యమంలో చదివి మిసైల్ మ్యాన్‌గా, రాష్ట్రపతిగా ఎదిగారని గుర్తుచేశారు. చిలకలూరిపేట ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సమావేశాలు నిర్వహించాలన్న మంత్రి లోకేష్ ఆలోచన అద్భుతమని డిప్యూటీ సీఎం ప్రసంసించారు. మైలవరపు కృష్ణ తేజ తాతగారు గుండయ్య పేరుతో కూడలి ఉండటం ఆయన సేవా నిరతిని గుర్తు చేసిందన్నారు. అప్పట్లో పెద్దలు పాఠశాలలకు స్థలాలు ఇచ్చేవారని, కానీ ఇప్పుడు కొందరు స్థలాలు లాక్కుంటున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్ పలు కీలక విషయాల గురించి మాట్లాడారు. పిఠాపురంలో విద్యార్థుల మధ్య చిన్న గొడవను కులాలకు అంటగట్టారని మండిపడ్డారు. కేరళలో తల్లిదండ్రుల సంఘాలు చాలా బలంగా ఉంటాయని, క్రియాశీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి సమావేశాల కారణంగా పిల్లల బలాబలాలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. తల్లికి వందనం కార్యక్రమం 67 లక్షల మందికి అందించినట్లు తెలిపారు. పిల్లలు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ చాలా అద్భుతంగా ఉందని, వారు తయారు చేసిన పరికరాలు నైపుణ్యాన్ని తెలియజేస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. స్కూల్ క్రీడా మైదానం సరిపోవడం లేదని విద్యార్థులు తన దృష్టికి తెచ్చారని, క్రీడా మైదానం సమకూర్చే విషయం విద్యాశాఖ ఉన్నతాధికారులు పరిశీలించాలని అన్నారు. గ్రంధాలయంలో పిల్లల సంఖ్యకు సరిపడా పుస్తకాలు లేవని, తన వైపు నుంచి పూర్తి స్థాయి గ్రంథాలయం ఏర్పాటు చేసి పుస్తకాలు అందిస్తానని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. పిల్లల ఆలోచనలు మెరుగు పర్చటానికి లైబ్రరీ ఎంతో అవసరమని, ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంధాలయాల ఏర్పాటుకు జనసేన నేతలు, కార్యకర్తలు చేయూత అందించాలని కోరారు. పాఠశాలలో పది కంప్యూటర్లు మాత్రమే ఉన్నాయని, తన వైపు నుంచి 25 కంప్యూటర్లు పంపిస్తానని స్పష్టం చేశారు. బాలికలకు ఆత్మరక్షణ విద్య చాలా ముఖ్యమన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో పౌష్టికాహారం చాలా అవసరమని వివరించారు. చిన్నప్పుడు సోషల్ టీచర్ చెప్పిన అంశాలు తనన్ను ఇప్పుడు బలంగా నిలబెట్టాయన్నారు. విద్యార్థులను భవిష్యత్తు కోసం తయారు చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు.మన జీవితాలను మార్చిన శాస్త్రవేత్తలను గుర్తు పెట్టుకుని గౌరవించటం తన తల్లి నుంచి నేర్చుకున్నట్లు తెలిపారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక

# కొల్చారం మండలంలో నామినేషన్ స్వీకరణ కేంద్రాలను తనిఖీ చేసిన... - ఎన్నికల సాదారణ పరిశీలకులు భారతి లక్ష్మి నాయక్....





**కొల్చారం, డిసెంబర్,05(అక్షర కలం):-**

కొల్చారం మండల కేంద్రంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల నామినేషన్ ల ప్రక్రియ ను పరిశీలించారు. ఎన్నికలను పురస్కరించుకుని గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వికరణ కేంద్రాలను శుక్రవారం నాడు పరిశీలించారు. సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నిక కోసం జారీ చేసిన నోటిఫికేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు. అవసరమైన వారికి హెల్ప్ డెస్క్ ద్వార సహాయ సహకారాలు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా అమలయ్యేలా చూడాలని, నిర్ణీత గడువు లోపల నామినేషన్ లు స్వీకరించేందుకు టోకెన్లు జారీ చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఖర్చుల వివరాలపై పూర్తి అవగాహన కలిపించాలన్నారు. వ్యయ పరిమితిని పక్కాగా లెక్కించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కొత్త బ్యాంకు అకౌంట్ ద్వారానే ఎన్నికల లావాదేవీలు నిర్వహించాల్సి ఉంటుందని సూచించారు. ఆమె వెంట సంబంధిత అధికారులు , తదితరులు ఉన్నారు.

# నామినేషన్ కై ర్యాలీగా వెళ్తున్న (సిపిఐ(ఎం) అభ్యర్థులు

**- నామినేషన్ వేస్తున్న ఎర్రబోడు సీపీఐ(ఎం) అభ్యర్థి "వజ్జా "లక్ష్మి ..**





**అక్షర కలం/ కారేపల్లి:**

కారేపల్లి: కారేపల్లి మండలంలో సిపిఐ(ఎం) అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. సిపిఎం నేతలతో కలిసి ప్రదర్శనగా నామినేషన్ కేంద్రాలకు వెళ్లి అధికారులకు నామినేషన్లు అందజేశారు. ఉసిరికాయలపల్లి సర్పంచిగా సీపీఐ(ఎం) అభ్యర్థి బానోత్ సరోజ సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులతో కలిసి ర్యాలీగా వెళ్లి ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఎర్రబోడులో బీఆర్ఎస్ మద్దతు తో సీపీఐ(ఎం) అభ్యర్థి వజ్జా లక్ష్మి నామినేషన్ వేశారు. మాణిక్యారంలో సిపిఐ(ఎం) బలపర్చిన టిఆర్ఎస్ అభ్యర్థి దారావత్ శాంతి నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు మూడ్ శోభన్, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు రమణ, మండల కార్యదర్శి కే. నరేంద్ర, వజ్జా రామారావు, బీఆర్ఎస్ నాయకులు శివరాత్రి అచ్చయ్య, సూర సుబ్బారావు, దారావత్ వికాస్, మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్, సొసైటీ డైరెక్టర్ కొత్తూరి రామారావు, సీపీఐ(ఎం) మండల నాయకులు దాసరి మల్లయ్య, కే. ఉమావతి, తేజావత్ చందర్, దాసరి సైదులు, బానోత్ నాగేంద్ర, భుక్య రాజేష్, గుగులోత్ నవీన్, తేజవత్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటుతో రైతు మృతి


**మందమర్రి/ చెన్నూరు డిసెంబర్ 05 అక్షర కలం ప్రతినిధి:-**

మందమర్రి మండలంలోని చిర్రకుంట గ్రామంలో తన పొలంలో పనిచేస్తుండగా పాముకాటుకు గురైన రైతు, చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిర్రకుంట గ్రామానికి చెందిన కంది ముకుంద రెడ్డి (60) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 3వ, తేదీ బుధవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ముకుంద రెడ్డి చిర్రకుంట శివారులోని తన పొలంలో వరి పంట కోస్తుండగా, పాము అతడి ఎడమ కాలి పాదం పై కాటేసింది. వెంటనే అప్రమత్తమైన తోటి రైతులు అతడిని చికిత్స కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ రెండు రోజులుగా చికిత్స పొందుతున్న ముకుంద రెడ్డి 5వ, తేదీ శుక్రవారం ఉదయం మరణించాడు. మృతుడికి భార్య, కూతురు, కొడుకు సంతానం ఉన్నారు. ఈ సంఘటనపై మృతుడి అన్న కొడుకు కంది నరేందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మందమర్రి ఏఎస్ఐ మాజీద్ ఖాన్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.



# గుమ్మడి నరసయ్య సినిమా షూటింగ్ ప్రారంభోత్సవ వేడుకకు తరలిరండి. - చంద్ర అరుణ. గుమ్మడి నరసయ్య జీవితం నేటి యువతకు ఆదర్శం.




**ఇల్లందు / అక్షర కలం.**

ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య (ప్రజల మనిషి) జీవితంపై కరుణాడ చక్రవర్తి కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ హీరోగా బయోపిక్ చిత్ర నిర్మాణాన్ని ప్రవళిక క్రియేషన్ బ్యానర్ పై నిర్మిస్తున్న సందర్భంగా గుమ్మడి నరసయ్య చిత్ర ప్రారంభోత్సవ వేడుకను (నేడు) శనివారం ఉదయం 10 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ లోని హెచ్ కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తున్నారని గుమ్మడి నరసయ్య అభిమానులు శ్రేయోభిలాషులు పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమానికి తరలిరావాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్ర అరుణ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కమిటీ ముఖ్యుల సమావేశం పట్టణ కార్యదర్శి స్వామి వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్ర అరుణ పాల్గొని మాట్లాడుతూ ప్రవల్లిక ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్ పై పరమేశ్వర్ హివ్రాలే దర్శకత్వంలో నిర్మాత ఎన్. సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో "గుమ్మడి నరసయ్య" (ప్రజల మనిషి) అనే బయోపిక్ చిత్రాన్ని నిర్మిస్తున్నారని,చిత్ర కథానాయకుడిగా కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ నటిస్తున్నారని చంద్ర అరుణ తెలిపారు. గుమ్మడి నరసయ్య ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా 25 సంవత్సరాల రాజకీయ జీవితంలో నిస్వార్ధంగా ప్రజలకు సేవ చేస్తూ కమ్యూనిస్టు వామపక్ష ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ దేశపటంలోనే తన పేరును చిరస్థాయిగా నిలుపుకున్న వ్యక్తి అని ఆమె కొనియాడారు. అట్లాంటి వ్యక్తి జీవితం పై ఈ రోజు సినిమా తీస్తున్న నిర్మాత దర్శకులకు అభినందనలు తెలియజేశారు. ఈ సినిమా ప్రారంభోత్సవం వేడుక, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ, హెచ్ కన్వెన్షన్ హాల్లో రేపు ఉదయం 10,కి షూటింగ్ ప్రారంభమవుతుందని పార్టీ శ్రేణులు అభిమానులు శ్రేయోభిలాషులు ఈ ప్రారంభ వేడుకలకు తరలిరావాలని చంద్ర అరుణ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏరియా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి,మల్లెల వెంకటేశ్వర్లు, పార్టీ పట్టణ నాయకులు పిల్లి మల్లేష్, వేముల గురునాథం, కొత్తపల్లి రఘు, అనబత్తుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన "డిప్యూటీ తాసిల్దార్"

**అక్షరకలం నల్గొండ**



నల్లగొండ జిల్లా చండూరు మండలం తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ గా పనిచేస్తున్న చంద్రశేఖర్ రూ. 20వేలు లంచం తీసుకుంటుండగా శుక్రవారం ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. గట్టుప్పల్ మండలం తెరట్ పల్లి గ్రామానికి చెందిన ఓ అక్రమ రిజిస్ట్రేషన్ పై సమాచార హక్కు చట్టం కింద బాధితులు వివరాలు కోరారు. వివరాలు అందించినందుకు గాను రూ.20వేలు ఇవ్వాలని డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. దీంతో బాధితులు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. హైదరాబాద్ బాలాపూర్ లోని తన నివాసంలో చంద్రశేఖర్ బాధితుల నుండి రూ.20 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. లంచం తీసుకుంటూ పట్టుబడ్డ చంద్రశేఖర్ ను ఏసీబీ కోర్టులో హాజరు పరుచనున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

# నాగార్జున సాగర్ లో స్వర్ణోత్సవ గోల్డెన్ జూబ్లీ సంబరాలు

**పూర్వ విద్యార్థుల సమక్షంలో చారిత్రక వేడుకలు**

**స్వర్ణోత్సవాల ప్రత్యేక ఆకర్షణలు**

**అక్షర కలం నాగార్జునసాగర్ : ١**

రాష్ట్ర విద్యారంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని,కీర్తిని సంపాదించుకున్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల,స్వర్ణోత్సవ గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఈ ఏడాది నాగార్జున సాగర్ లో చారిత్రక ఘట్టానికి సిద్ధమవుతోంది. 1975లో స్థాపించబడి,ఐదు దశాబ్దాల పాటు ఎందరో ప్రతిభావంతులైన విద్యార్థులను తీర్చిదిద్దిన ఈ విద్యా సంస్థ,స్వర్ణోత్సవ గోల్డెన్ జూబ్లీ వేడుకలను వైభవంగా జరుపుకోనుంది ఈనెల 14న నాగార్జునసాగర్ పట్టణంలో జరిగే స్వర్ణోత్సవాల ఆత్మీయ సమ్మేళనం లో దేశ విదేశాల నుండి పెద్దఎత్తున పూర్వ విద్యార్థులు పాల్గొంటారనరు,ఈ ఏర్పాట్లను ఏపీఆర్జేఏసీ,నాగార్జునసాగర్ గోల్డెన్ జూబిలీ సెలెబ్రేషన్స్ ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ శ్రీ ఏ.సైదా రెడ్డి కో చైర్మన్ ఎస్ నాగాచారి డా.కె.వీరనంది,జీ.గోపాలరావు సమన్వయం చేస్తున్నారు,అయితే ఈ వేడుకల్లో డిసెంబర్ 13న




గురు సత్కారం వేడుకలు జరగనున్నాయి,ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాచర్ల ఎమ్మెల్యే జూల కంటి బ్రహ్మానంద రెడ్డి,విశిష్ట అతిథిగా వి.ఎన్.మస్తానయ్య,సెక్రటరీ రానున్నారు.ఈ సందర్భంగా పూర్వవిద్యార్థి సంఘం ప్రతినిధులు రమేశ్ నాయుడు,తెలిపిన వివరాల ప్రకారం విద్యాసంస్థ 50 ఏళ్ల సువర్ణ ప్రయాణాన్ని స్మరించుకుంటూ ఈ వేడుకలు అందరు,గురువులు, పూర్వవిద్యార్థులు ,విద్యార్థులు,ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొనను ఉన్నారని ఆయన వెల్లడించారు

# కృత్రిమ మేధస్సుతో అనేక విప్లవాలు

**అక్షర కలం నల్లగొండ**






కృత్రిమ మేధస్సుతో రానున్న రోజుల్లో అనేక విప్లవాలు సృష్టించవచ్చని చెన్నై, ఇన్స్టిట్యూట్ ఆఫ్ మాథమేటికల్ సైన్సెస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రకాష్ సాయి వాసన్ అన్నారు. శుక్రవారం నాగార్జున ప్రభుత్వ కళాశాలలో భౌతిక శాస్త్రం మరియు కంప్యూటర్ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో " కృత్రిమ మేధస్సు (ఎ ఐ ) మరియు మెషిన్ లెర్నింగ్ ( ఎం ఎల్ ) యొక్క శక్తి ఆవిష్కరణ భవిష్యత్ తరాల విప్లవాలు" అనే అంశం పైన జాతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన సాయి ప్రకాష్ వాసన్ కీలకోపాన్యాసం చేస్తూ మెషిన్ లెర్నింగ్ ( ఎం ఎల్ ) సాంకేతికతలు కేవలం పరిశోధనాంశాలుగా మాత్రమే కాకుండా, భవిష్యత్ తరాలకు కొత్త అవకాశాల తలుపులు తెరుస్తున్న విప్లవాలుగా మారుతున్నాయని అన్నారు. ఈ అత్యాధునిక సాంకేతికతల పూర్తి సామర్థ్యాన్ని వెలికితీయడం ద్వారా, మనం విద్య, వైద్యం, పరిశ్రమలు, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాలలో అపూర్వమైన, సుస్థిరమైన పురోగతిని సాధించవచ్చునని తెలిపారు. ఎఐ మరియు ఎం ఎల్ కేవలం ఆటోమేషన్ కోసమే కాకుండా, సంక్లిష్టమైన ప్రపంచ సమస్యలకు పరిష్కారాలను కనుగొనడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం కంప్యూటర్ ప్రొఫెసర్లు రెడమళ్ళ రేఖ, డా. సుధారాణి, డా. ఎం. జయంతి, డా. డి. సంధ్యారాణి, డా. కె. హరీష్ మాట్లాడుతూ ఎఐ సహాయంతో ప్రతి విద్యార్థి యొక్క అభ్యాస వేగానికి మరియు అవసరాలకు అనుగుణంగా విద్యా విధానాలను రూపొందించవచ్చునని పేర్కొన్నారు. ఎం ఎల్ అల్గారిథమ్‌లు భారీ మొత్తంలో ఉన్న వైద్య డేటాను విశ్లేషించి, వ్యాధులను ముందుగానే గుర్తించడంలో వైద్యులకు సహాయపడతాయని అన్నారు. వాతావరణ మార్పులను అంచనా వేయడం, శక్తి వినియోగాన్ని ఆప్టిమైజ్ చేయడం మరియు వ్యవసాయంలో పంట దిగుబడిని పెంచడం ద్వారా పర్యావరణ సంరక్షణకు ఇవి దోహదపడతాయని అన్నారు. భవిష్యత్ తరాల సంసిద్ధతఈ సాంకేతిక విప్లవంలో భారతదేశం నాయకత్వం వహించాలంటే, భవిష్యత్ తరాలకు అవసరమైన నైపుణ్యాలను అందించడం అత్యంత కీలకమని అన్నారు. పాఠశాల మరియు కళాశాల స్థాయిలో కోడింగ్, డేటా సైన్స్ మరియు ఎఐ యొక్క నైతిక వినియోగంపై అవగాహనను పెంచే విద్యా విధానాలను అమలు చేయాలని సూచించారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి మరియు ప్రపంచ స్థాయి ఎఐ పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వాలు, విద్యా సంస్థలు మరియు పరిశ్రమలు సంయుక్తంగా పెట్టుబడి పెట్టాలని కోరారు. ఎ ఐ మరియు ఎం ఎల్ సాంకేతికతల సామర్థ్యాన్ని పూర్తిగా ఆవిష్కరించడం అనేది నేటి తరం బాధ్యత అని ఈ శక్తిని సరిగ్గా ఉపయోగించుకోవడం ద్వారా, మనం అందరికీ మెరుగైన, మరింత సమానమైన మరియు సుస్థిరమైన ప్రపంచాన్ని నిర్మించగలమని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్, సదస్సు కన్వీనర్ డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి, కో కన్వీనర్ ఎస్పీ వెంకట రమణ, వైస్ ప్రిన్సిపాల్స్ డా రవి కుమార్, డా. అంతటి శ్రీనివాస్, అధ్యాపకులు డా. మునిస్వామి, నాగరాజు, వెంకట రెడ్డి, అనిల్ కుమార్, కిరణ్, నగేష్, రమ, సంధ్యారాణి, తులసి, పుష్ప రాణి, పద్మావతి, శశికళ, గోపి, మధుకర్, కనకయ్య, వెంకటేశం, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏజెఆర్ జన్మదిన వేడుకలు



**వలిగొండ డిసెంబర్ 05 అక్షరకలం:**

మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి జన్మదినం పురస్కరించుకొని మండల పరిధిలోని పలు గ్రామాలలో ఆయన అభిమానులు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేయడంతో పాటు ఏజేఆర్ సౌజన్యంతో ఆసుపత్రికి ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ ను ఫౌండేషన్ సభ్యులు ఆసుపత్రి సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

# శిక్షణ పూర్తి చేసుకున్న సైనికునికి ఘన స్వాగతం

**చిట్యాల : అక్షర కలం, (డిసెంబర్ 5)**

భారత దేశ సైనికుడిగా శిక్షణ ముగించుకొని గ్రామానికి తొలిసారి విచ్చేసిన సైనికుడికి నల్గొండ జిల్లా చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. తాళ్ల వెల్లంల గ్రామానికి చెందిన ఏరుకొండ ప్రదీప్ కుమార్ భారత దేశ సైనికునిగా ఎంపికై ఆరు నెలల శిక్షణ కాలం అహ్మదాబాద్ లో ముగించుకొని తొలిసారి గ్రామానికి విచ్చేసిన సందర్భంగా గ్రామ ప్రజలందరూ ఘన స్వాగతం పలికారు. దేశ స్వాతంత్రం వచ్చినప్పటినుండి గ్రామం నుండి భారత మిలటరీ సైనికుడిగా శిక్షణ పూర్తిచేసుకున్న తొలి గ్రామస్తుడు అయినందున స్వగ్రామానికి విచ్చేసిన ప్రదీప్ కుమార్ కు గ్రామ ప్రజలందరూ డబ్బు చప్పులతో, పూలదండలతో, బాణాసంచా కాలుస్తూ, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ ఘన స్వాగతం పలికారు. సైనికుడి తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రదీప్ కుమార్ చిన్నతనం నుండి సైనికుడు అవ్వాలని కలలుగనే వాడని, విద్యార్థి దశలోనే నల్గొండ లోని ఎన్జీ కళాశాలలో ఎన్ సి సి లో చేరి శిక్షణ తీసుకున్నాడని, అనంతరం సైనికునిగా దరఖాస్తు చేసుకొని ఎంపికై శిక్షణకు వెళ్లాడని తెలిపారు. గ్రామ పెద్దలు పజ్జూరి అజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామం నుండి మొదటి సైనికుడిగా శిక్షణ పూర్తి చేసుకుని వచ్చినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మరికొంతమంది యువత ప్రదీప్ ను ఆదర్శంగా తీసుకొని, అతని వద్ద నుండి సలహాలు సూచనలు తీసుకొని దేశ సైనికులు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# భారత్‌తో బంధం మరింత బలోపేతం

## భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం

## ఇరుదేశాల మధ్య మరింత వాణిజ్య సహకారం

## అమెరికా ఆంక్షలు ఉన్నా చమురు రవాణా ఆగదు

## సొంత కరెన్సీలతో వ్యాపారానికి చేరువగా ఉన్నాం

## అణువిద్యుత్ తదితర రంగాల్లో సహకారం కొనసాగిస్తాం

## ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలసి నడుస్తాం

## ఉక్రెయిన్‌తో యుద్ధంపై మోడీ

## సూచనలు స్వాగతిస్తున్నాం

## మోడీతో భేటీలో సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్











**న్యూఢిల్లీ,**

టెర్రరిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో భారత్‌తో కలిసి నడుస్తామని రష్యా వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. టెర్రరిజాన్ని పూర్తిగా నాశనం చేసేందుకు భారత్‌కు అండగా ఉంటామని స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ, పుతిన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ.. 'మోదీతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. భారత్ ఆతిథ్యం ఎంతో సంతోషాన్నిచ్చింది. అనేక అంశాల్లో ఇరుదేశాల మధ్య అవగాహన కుదిరింది. విభిన్న అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నాం. భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం జరిగింది. ఇరుదేశాల మధ్య ట్రేడ్ మరింత పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆయిల్ సహా అన్ని రంగాల్లో సహకారం అందిస్తాం. ఉమ్మడి ప్రాజెక్టులు, సాంకేతిక అంశాల్లో పరస్పర సహకారం ఉంటుంది. సొంత కరెన్సీల్లో ఇరుదేశాల మధ్య వాణిజ్యం జరుగుతోంది. కొడంకుళం అణువిద్యుత్ ప్రాజెక్టుకు సహకరిస్తాం. విద్యుత్ రంగంలో ఖర్చు తగ్గింపునకు సాయం అందిస్తాం. భారత్‌తో కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. భారత్‌కు నిరంతరంగా ఇంధనాన్ని సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు. భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందని అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. వచ్చే ఏడాది భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందన్నారు. భారత్‌కు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామన్నారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపటానికి ప్రధాని మోదీ ఎంతో ప్రయత్నిస్తున్నారని చెప్పారు. యుద్ధం ఆపే ప్లాన్ గురించి తనకు వివరించి చెప్పారని అన్నారు. అమెరికా లాంటి దేశాల నుంచి వాణిజ్య ఒత్తిడులు ఎదురైతున్నప్పటికీ .. భారత్- రష్యా మధ్య ఇంధన సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. పశ్చిమ దేశాల నుంచి వస్తున్న ఒత్తిడుల కారణంగా కొంతకాలంగా చమురు దిగుమతులను భారత్ తగ్గించినప్పటికీ.. ఆ దేశాభివృద్ధికి సహకరించడం కోసం సరఫరాను పెంచేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గతేడాది భారత్-రష్యా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 12 శాతం పెరిగి.. రికార్డు సృష్టించిందని రష్యా అధ్యక్షుడు అన్నారు. ఈ ఏడాది కూడా ఇదే స్థాయిలో పెరుగుదల ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు చేరుతుందని పుతిన్ ఆశాభావం వ్యక్తం చేశారు.





రక్షణ సహకరాన్ని కూడా మరింత విస్తరిస్తామని తెలిపారు. రష్యా దృష్టి పెట్టాల్సిన కీలక సవాళ్ల గురించి మోదీ తనతో చర్చించారని.. భారత్- యురేషియా ఆర్థిక సంఘం మధ్య స్వేచ్ఛా వాణిజ్య మండలాన్ని సృష్టించడం వంటి వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. అంతే కాకుండా భారత్-రష్యా క్రమంగా చెల్లింపుల కోసం తమ జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులు తున్నాయని.. దాదాపు 96 శాతం వాణిజ్య చెల్లింపులు జాతీయ కరెన్సీలలోనే జరుగుతున్నాయన్నారు. మీడియా సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉగ్రవాదంపై పోరుకు భారత్- రష్యా కలిసి నడుస్తాయన్నారు. ఇటీవల పహల్గాంలో జరిగిన దాడికి, గతేడాది రష్యా రాజధాని మాస్కో లోని క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాల్‌లో జరిగిన దాడికి మూల కారణం ఉగ్రవాదమేనని అన్నారు. మానవత్వ విలువలపై చేస్తున్న ఈ ప్రత్యక్ష దాడులకు వ్యతిరేకంగా ఉగ్రవాదంపై పోరుకు ఇరుదేశాలు ఏకమైనట్లు తెలిపారు. భారత్, రష్యా, యూఎన్, జీ20, బ్రిక్స్ వేదికలు సన్నిహిత సహకారాన్ని కలిగి ఉన్నాయని.. ఈ వేదికలన్నింటిలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సహకారాన్ని కొనసాగిస్తామన్నారు.



## కాకర్లపల్లి బరిలో కాంగ్రెస్ టిడిపి బలపర్చిన కూటమి సర్పంచ్, ఉప సర్పంచ్ అభ్యర్థులు






**అక్షర కలం/ సత్తుపల్లి**

సత్తుపల్లి మండలం కాకర్లపల్లి పంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ మరియు తెలుగుదేశం పార్టీ పొత్తు నేపథ్యంలో కాకర్లపల్లి పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చల్లారి వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పమ్మి రాము మరియు వార్డ్ నెంబర్స్ నామినేషన్ కార్యక్రమం జరిగింది.భారీ ర్యాలీ లో పాల్గొన్నారు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ని, తెలుగుదేశం పార్టీ ఉప సర్పంచ్ అభ్యర్థి ని భారీ మెజారిటీ తో గెలిపించాలి అని కాకర్లపల్లి ప్రజలను కోరారు డాక్టర్ మట్టా దయానంద్ .ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు,కాకర్లపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఇల్లందు సింగరేణి ఆసుపత్రికి మేల్ డాక్టర్ కావాలి. .. జె. వెంకటేశ్వర్లు, గోచికొండ సత్యనారాయణ.

**ఇల్లందు / అక్షర కలం.**



ఇల్లందు సింగరేణి ఆసుపత్రికి మేల్ డాక్టర్ కావాలని కొత్తగూడెం సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ ను ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం ఇల్లందు ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ జె.వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణ లు శుక్రవారం కలిసి అడుగగా స్పందించిన సీఎం ఓ కిరణ్ రాజ్ తప్పకుండా ఇల్లందు సింగరేణి ఆసుపత్రికి మెయిల్ డాక్టర్ ను పంపించగలన ని తమకు హామీ ఇచ్చారని వారు తెలియజేశారు. స్పందించి హామీ ఇచ్చిన సీఎంఓ కిరణ్ రాజుకు ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలియజేశారు.

## కవి రమేష్ కు హరిదా కవితా పురస్కారం.

**ఇల్లందు / అక్షర కలం.**

ఇల్లందుకు చెందిన కవి,రచయిత ప్రభుత్వ ఉపాధ్యాయులు కటుకోర్భ్వుల రమేష్ ప్రతిష్టాత్మకమైన సరస్వతి రాజ్ హరిదా అంతర్జాతీయ ఉత్తమ తెలంగాణ కవిత 2025 పురస్కారం ను అందుకున్నారు. గురువారం నిజామాబాద్ లోని నవ్యభారతి గ్లోబల్ స్కూల్ లో జరిగిన సాహిత్య సభ అందెశ్రీ స్మారక వేదికపై సాహితీ పెద్దలు రమేష్ ను ఘనంగా సన్మానించి పురస్కారం అందజేశారు.కార్యక్రమంలో హరిదా రచయితల సంఘం బాధ్యులు ఘనపురం దేవేందర్,సంతోష్ కుమార్,సాహితీ వేత్తలు నాలేశ్వరం శంకరం, సంగిశెట్టి శ్రీనివాస్ , వరికుప్పల యాదగిరి తదితరులు ఉన్నారు. రమేష్ తెలంగాణ మాండలిక భాషలో రాసిన "ఉగ్గబట్టలేక "అనే కవితకు ఈ పురస్కారం లభించింది. కవి రమేష్ కు పురస్కారం లభించటం పట్ల తెలంగాణ సాహితీ రాష్ట్ర కమిటీ,ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రత

-ఎస్పి శరత్ చంద్ర పవార్

-భద్రతా ఏర్పాట్ల పరిశీలన

-ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా ప్రత్యేక స్థలాల ఏర్పాటు



అక్షరకలం నల్గొండ



రాష్ట్ర ముఖ్యమంత్రి దేవరకొండ పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్, సభా ప్రాంగణం,విఐపి పార్కింగ్, పబ్లిక్ పార్కింగ్ లను పరిశీలించి ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ తెలిపారు. సియం పర్యటనలో భాగంగా బందోబస్తుగా ఒక ఎస్పీ, ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, 10 మంది డీఎస్పీలు, 36 మంది సిఐలు, 115 మంది యస్.ఐతో కలిపి మొత్తం 1250 మందితో పటిష్ట బందోబస్తు, భద్రతా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.నేటి సభకు ఎలాంటి వాంఛనీయ సంఘటన జరగకుండా హెలిపాడ్ నుండి కాన్వాయ్ లో పబ్లిక్ మీటింగ్ కి వచ్చే వరకు బందోబస్తును రోడ్ ఓపెనింగ్ పార్టీలు, రోఫ్ పార్టీలు, పెట్రోలింగ్ టీములు, ట్రాఫిక్ డైవర్షన్, పికెటింగ్, రూఫ్ టఫ్ సెంట్రి లు, బాంబ్ స్క్వాడ్ అండ్ డాగ్ స్క్వాడ్ టీములు, క్విక్ రెస్పాన్స్ టీములు, పార్కింగ్ బందోబస్తును ఏర్పాటు చేసి సెక్టార్లుగా విభజించి,ఆయా సెక్టార్లకు డీఎస్పీలను ఇన్‌చార్జీలుగా నియమించడం జరిగిందన్నారు. పబ్లిక్ మీటింగ్ కి వచ్చే ప్రజలకు వి.ఐ.పి లకు ప్రత్యేకంగా ఏడు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసి రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ప్రవేశ మార్గాలు అనుగుణంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం బందోబస్తుకు వచ్చిన సిబ్బందికి పోలీస్ అధికారులకు బందోబస్తు గురించి పలు చూచనలు తెలిపుతూ సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశలలో అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని పక్కాగా విధులు నిర్వర్తించాలని ముఖ్యంగా పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ లో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని, సభ పూర్తి అయ్యేవరకు పటిష్ఠ భద్రత కల్పించాలని ఆదేశించారు.

## క్రీడలు వ్యక్తిత్వాన్ని మెరుగుపరుస్తాయి:

– గెలుపుఓటములను సమానంగా స్వీకరించాలి:

– జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్,05)

నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెండ్లీ మెగా క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా ముగిసింది. ఫైనల్ మ్యాచ్ అనంతరం విజేత మక్తల్ జట్టుకు, రన్నర్ టీమ్ మరికల్ జట్టుకు క్యాష్ ప్రైజ్ తో పాటు కప్‌లను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అందజేశారు. ఈ టోర్నమెంట్లో మొత్తం జిల్లా పరిధిలోని 12 పోలీస్ స్టేషన్లో పరిధిలోని 24 యువకుల టీంలు మరియు రెవెన్యూ, మీడియా, డాక్టర్స్, పోలీస్ టీమ్స్ పాల్గొన్నడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూ... క్రీడలు మనిషిలో క్రమశిక్షణ, ఓర్పు, సహనం, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడల్లో గెలుపు%-%ఓటములు సహజమని, ముఖ్యంగా ఫలితాన్ని ఎలా స్వీకరిస్తామన్నదే ముఖ్యమని చెప్పారు. గెలుపు%-%ఓటములను సమానంగా అంగీకరించే స్పోర్ట్స్ మెన్‌షిప్ ప్రతి క్రీడాకారుడిలో అవసరమని పేర్కొన్నారు. అలాగే పోలీసు సిబ్బంది, యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా శారీరక%-%మానసిక ఆరోగ్యం మెరుగుపడి, ఒత్తిడి తగ్గి, స్నేహభావం పెరుగుతుందని తెలిపారు. యువత క్రీడల వైపు దృష్టి సారించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు యువతను భాగస్వామ్యులను చేసుకుంటూ పనిచేస్తున్నామని ఎస్పీ తెలిపారు. "ప్రతి యువకుడు యూనిఫాం లేని పోలీస్%ో%" అని గుర్తించుకోవాలని, సమాజ శ్రేయస్సు కొరకు యువత పాటుపడాలని సూచించారు. భవిష్యత్తులో ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో ఈ క్రికెట్ టోర్నమెంట్ తప్పకుండా నిర్వహించాలని పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. విజేతలకు ప్రథమ బహుమతి ?10,000/- %-% సునందా హాస్పిటల్స్ డాక్టర్ ప్రసాద్ శెట్టి స్పాన్సర్ చేశారు. రన్నర్స్‌కు ?5,000/- మరియు షీల్డ్ %-% కిడ్స్ హాస్పిటల్ డా. మధుసూదన్ రెడ్డి స్పాన్సర్ చేశారు. టోర్నీ మొత్తంలో ప్రతి రోజు క్రీడాకారులకు భోజనం అందించిన లయన్స్ క్లబ్ టీమ్ మెంబర్స్కు మరియు స్పాన్సర్స్ చేసిన డాక్టర్స్ నీ ఎస్పీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.







మ్యాచ్ వివరాలు

మొదట బ్యాటింగ్ చేసిన మరికల్ టీమ్ %-% 10 ఓవర్లలో 84/7 చేశారు.

మక్తల్ టీమ్ 8.2 ఓవర్లలో 85 రన్స్ చేసి విజయం సాధించారు.

బెస్ట్ బ్యాట్స్‌మన్: హనుమంతు కృష్ణ మండలం.

బెస్ట్ బౌలర్: సురేష్ (మరికల్)

మాన్ ఆఫ్ ది సిరీస్: సురేష్ (మరికల్)

విజయవంతంగా నిర్వహించిన ఆర్గనైజింగ్ టీమ్‌ను అభినందించారు.

మొత్తం 24 టీమ్స్‌మీడియా, రెవెన్యూ, పోలీసు, డాక్టర్స్ సహా పెద్ద ఎత్తున పాల్గొన్నాయి.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహమ్మద్ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ లు నల్లపు లింగయ్య, మహేష్, డాక్టర్స్ ప్రసాద్ శెట్టి, మధుసూదన్ రెడ్డి, సి ఐ లు శివశంకర్, రామ్ లాల్, రాజేందర్ రెడ్డి, సైదులు, ఎస్సైలు, పిఈటి రమణ, వివిధ మండలంలోని క్రీడా కారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధిని గాలికి వదిలేశారు

ఫాంహౌజ్‌లు కట్టుకుని వేలకోట్లు వెనకేసుకున్నారు

వరివేస్తే ఉరి అని రైతులను బెదరించారు

సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తున్నాం

రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్నాం

రాష్ట్రంలో కోటి 10 లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం

3 కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యం ఇస్తున్నాం

ఉచిత విద్యుత్‌కు పేటెంట్ కాంగ్రెస్ మాత్రమే

హైదరాబాద్ తరహాలో వరంగల్ అభివృద్ధి చేస్తున్నాం

ప్రజాపాలన విజయోత్సవ సభలో సిఎం రేవంత్ రెడ్డి

వరంగల్, అక్షరకలం ప్రతినిధి





బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉండగా గత పదేళ్లలో భారీగా ఆస్తులు సంపా దించారు.. కానీ ఈ ప్రాంతం అభివృద్ధిని గాలికి వదిలేశారని సిఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ ఆనాడు వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లేనని అన్నారు.. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం.. వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తూ.. వరికి ప్రోత్సాహకాలిచ్చామని తెలిపారు. సన్న వడ్డుల పండిస్తే 500 బోనస్ ఇస్తున్నామని అన్నారు. ఉచిత విద్యుత్ పేటెంట్ మా పార్టీదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత పాలకులు ఫాంహౌస్ లు కట్టుకున్నారు, విమానాలు కొన్నారు.. ఉద్యమగడ్డ వరంగల్ కు మాత్రం ఏమీ ఇవ్వలేదని ఘాటు విమర్శలు చేశారు. గత పాలకులు రైతు రుణమాఫీ చేయలేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేసింది.. రాష్ట్రంలో కోటి 10 లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం.. 3 కోట్ల 10 లక్షల మందికి ఈ ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. వరంగల్ విమానాశ్రయం కోసం గత సీఎం కేసీఆర్ ఏనాడూ ప్రయత్నించలేదు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించి కొత్తగా ఒక్క ఎయిర్‌పోర్టు ను కూడా సాధించలేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేటలో పర్యటించారు. రూ.532 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం నర్సంపేటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. వరంగల్ గడ్డకు చెందిన ఎందరో వీరులు తమ పరాక్రమాన్ని ప్రపంచానికి చూపారు. కాకతీయ యూనివర్సిటీ పోరాటాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తాయి. తెలంగాణ వస్తే.. సమస్యలు పరిష్కారం అవుతాయని ఈ జిల్లా ప్రజలు ఆశించారు. కుర్చీలో కూర్చున్న వారి ఆస్తులు పెరిగాయి కానీ, ప్రజల జీవితాలు మారలేదు. మీ ఓటునే ఆయుధంగా మార్చి.. గడీల పాలనను కూల్చారు. ప్రజాపాలనకు రెండేళ్లు పూర్తవుతోంది. వరి వేస్తే.. ఉరి వేసుకున్నట్టే అని ఆనాటి సీఎం కేసీఆర్ అన్నారు. ఈ ప్రభుత్వం మాత్రం.. రైతు పండించిన చివరి గింజ వరకు కొంటోంది. కాంగ్రెస్ వస్తే.. కరెంట్ ఉండదని ఆనాటి సీఎం దుష్ప్రచారం చేశారు. రైతు బంధు బంద్ అవుతుందని ప్రజలను బెదిరించారు. కాంగ్రెస్ పవర్‌లోకి వచ్చాక.. రాష్ట్రాన్ని దోచుకున్న వారి పవర్ మాత్రమ్ కట్ అయ్యింది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌పై పేటెంట్ హక్కు ఉన్నది కాంగ్రెస్‌కు మాత్రమే. గత సీజన్‌లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లను రైతు భరోసా కింద ఇచ్చాం. ఈ దేశంలో వరి అత్యధికంగా పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే. సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్లపాటు పేదలకు కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. రాష్ట్రంలో 1.10 కోట్ల రేషన్ కార్డుల ద్వారా.. 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్నబియ్యం ఇస్తున్నాం. రేషన్ కార్డుల్లో కొత్తవారికి చేర్పులు, మార్పులకు అవకాశం కల్పించాం. సన్నబియ్యం ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నాం అని సీఎం అన్నారు. రేవంత్ తో సహా వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి. వరంగల్ ఎమ్మెల్యేలు, నాయకులు, అధికారులు సీఎం రేవంత్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నర్సంపేటపై వరాల జల్లు కురిపించారు సీఎం రేవంత్. రూ.532.24 కోట్లతో నర్సంపేటలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు సీఎం. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ÷ఔ.130 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల, వసతి గృహాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ÷ఔ.82.56 కోట్లతో హన్మకొండ-నర్సంపేట-మహబూబాబాద్ రోడ్డు విస్తరణ, మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. ÷ఔ.17.28 కోట్లతో నర్సంపేట- పాఖాల రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 56.40 కోట్లతో నర్సంపేట నుంచి నెక్కొండ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.26 కోట్లతో ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ. 20 కోట్లతో నర్సంపేట పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వైఎస్ హయాంలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి పేదవాళ్లకు ఇచ్చారు.. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్.. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చి పేదల్ని మోసం చేశారు.. పేదల ఆత్మ గౌరవం పెంచేందుకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం.. 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ కు ఏమేమి ఉన్నాయో వరంగల్ కు కూడా అవే తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. మార్చి 31 లోపల వరంగల్ లో ఎయిర్ పోర్టును ప్రారంభించుకుంటామన్నారు. వరంగల్ లో అండర్ డ్రైనేజ్, ఔటర్ రింగ్ రోడ్డును నిర్మించుకుంటాం.. సౌర విద్యుత్ ని ఉత్పత్తి చేసే బాధ్యతను మహిళలకు అప్పగించామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం బీసీలకు అన్యాయం చేయడమే

సాయి ఈశ్వరాచారి మరణానికి పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీ దే

బీసీ ప్రజా ప్రతినిధులు రాజీనామా చేసి

ప్రజాక్షేత్రంలోకి రావాలి

బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ

అక్షరకలం నల్గొండ



తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మోసం చేసిందని, బీసీ బిడ్డ సాయి ఈశ్వర చారి మరణానికి కాంగ్రెస్ పార్టీకి పూర్తి బాధ్యత అని బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధి పందుల సైదులు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్దన్ గౌడ్ ధ్వజమెత్తారు. బహుజన వర్గాల బిడ్డ సాయి ఈశ్వర చారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మోసాలను ఎండగడుతూ అగ్ని కి ఆహుతై, అతని మరణానికి కారణమైన బిజెపి, కాంగ్రెస్ మోసపూరిత విధానాలను నిరసిస్తూ స్థానిక నల్లగొండ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ఘరానా మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నేడు గతంలో ఉన్న 23 శాతాన్ని కూడా ధిక్కరించి 17 శాతానికి తగ్గించి స్థానిక సంస్థల్లో ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధపడడం డం బీసీ సమాజాన్ని మోసం చేయడమేనని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ పూర్తి చేయకుండా అడ్డుపడుతున్నందుకు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి మోసం చేసినందుకే సాయి ఈశ్వర చారి బిసి బిడ్డ అగ్నికి ఆహుతై ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంత్ ఆచారి ఆత్మహత్య చేసుకొని తెలంగాణ ఉద్యమానికి ఊపిరి ఊదాడని, నేడు సాయి ఈశ్వరాచారి ఆత్మహత్య చేసుకొని తెలంగాణ బీసీ వర్గాల్లో ఒక విషాదాన్ని మిగిల్చాడన్నారు. ఆత్మహత్యలతో తెలంగాణ చాలామంది యువకులను కోల్పోయారు. సాయి ఈశ్వర చారి మరణించడం అంటే తన వర్గాల పట్ల ఎంత ప్రేమ, ఎంత ధైర్యం ఉంటే ఆత్మహత్య కు ఒడిగడుతారో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేయాలన్నారు. ఆత్మహత్యలతో తెలంగాణ చాలామంది యువకులను కొల్పోయామని, ఆత్మహత్యల ద్వారా మన లక్ష్యాన్ని చేరుకోలేవని యువత బిసి సమాజం గమనించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం కోరుకున్నది సామాజిక న్యాయమని 12 ఏండ్లలో కనీసం అటువైపుగా అడుగులు పడలేదన్నారు. ఆధిపత్య వర్గాలకు చెక్ పెట్టేవిధంగా మన కార్యచరణ ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఉధ్యమాన్ని ప్రారంభిస్తున్నం, కార్యచరణ మర్చిపోతున్నామని, మిలియన్ మార్చ్ తరహాలో కార్యచరణతోనే బీసీల రిజర్వేషన్ సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక ఉధ్యమ నాయకులలో తెగువ రావాల్సిన అవసరం ఉందన్నారు. అమ్ముడూపోని నాయకత్వం బీసీ ఉద్యమానికి శ్రీకారం చుట్టాలన్నారు. సాయి ఈశ్వరా చారి మరణం 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఎక్కడని ప్రశ్నిస్తుందని,ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో అధికారంలో ఉన్న బీసీ మంత్రులు బీసీ ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు సిగ్గు తెచ్చుకొని రాజీనామా చేసి బీసీ ప్రజల ప్రక్షాన నిలబడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గజ్జి అజయ్ కుమార్ యాదవ్, బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ కర్నాటి యాదగిరి, బిసి పట్టణ చైర్మన్ పుట్టా వెంకన్న, బీసీ జేఏసీ వైస్ ప్రెసిడెంట్ చిలక రాజు సతీష్, చిలుకరాజు చెన్నయ్య, బీసీ జేఏసీ పట్టణ వైస్ చైర్మన్ చెన్నోజు రాజు, బీసీ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు గడగోజు విజయ చారి, జాయింట్ సెక్రటరీ అనంత నాగరాజుగౌడ్, కొంపల్లి రామన్న గౌడ్, అంబటి శివ, బాతుక సతీష్ కుమార్, నారోజు భాస్కరాచారి, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



# నేడు దేవరకొండ లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

-ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో పాల్గొననున్న సీఎం

- వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

-శేరి పల్లి రహదారిలో సిఎం బహిరంగ సభ

-ముఖ్యమంత్రి రాక సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి

-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా, దేవరకొండ మున్సిపాలిటీలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి దేవరకొండ రాక సందర్భంగా ఏర్పాట్లను పర్యవేక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దేవరకొండ రాక సందర్భంగా దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని శేరిపల్లి రహదారిలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొన్న బహిరంగ సభ తోపాటు, హెలిప్యాడ్,తదితర అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి దేవరకొండ మున్సిపల్ పరిధిలో వివిధ వార్డులలో సిసి రోడ్లు, సిసి డ్రైన్లు, పార్కు, జూనియర్ కళాశాల గ్రౌండ్ అభివృద్ధి వంటి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.

## నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు....

-మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు...



**కొల్చారం, డిసెంబర్05(అక్షర కలం):-**

అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలను పాటించాలి మూడో విడత చివరి రోజు స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియను దృష్టిలో ఉంచుకుని పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. మూడో విడతలో భాగంగా నామినేషన్ ప్రక్రియ జరుగుతున్న గ్రామ పంచాయతీలు, వార్డుల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్టు చెప్పారు. కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధిలో నిబంధనలు అమల్లో ఉంటాయని, కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉందని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో అనవసర గొడవలు, అవాంఛనీయ చర్యలకు పాల్పడే వ్యక్తులపై ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. అభ్యర్థులు మరియు వారి అనుయాయులు ఎన్నికల ప్రవర్తనా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, కొల్చారం ఎసై హమ్మద్ మోహినొద్దీన్, సిబ్బంది ఉన్నారు.

## బి హెచ్ ఇ ఎల్ ఎల్ కు 6 ఏసి సర్వీసులు:డి.ఎం ఊటుకూరి.సునీత

**అక్షర కలం/ సత్తుపల్లి**

సత్తుపల్లి నుండి బిహెచ్ఇఎల్ కు ప్రతిరోజు ఆరు ఏసి సర్వీసులను నడుపుతున్నట్లు సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ఊటుకూరి. సునీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో సత్తుపల్లి నుండి ఏసీ సర్వీసులు ఉదయం ఒకటి రాత్రి ఒకటి మాత్రమే ఉండేవని అదనంగా నాలుగు సర్వీసులను నడుపుతున్నట్లు ఆమె ఈ సందర్భంగా తెలిపారు.సత్తుపల్లి నుండి బిహెచ్ఈఎల్ ఉదయం 7.45, 9.00, 10.00 గంటలకు... రాత్రి 9.00, 9.45, 10.30 గంటలకు ఏసీ బస్సులు ఉన్నట్లు ఆమె వివరించారు. అదేవిధంగాబీహెచ్ఈఎల్ నుండి సత్తుపల్లికిఉదయం 8.00, 9.00, 10.00 గంటలకు... రాత్రి 9.00, 10.00, 11.00 గంటలకు ఏసీ బస్సులు ఉన్నట్లు ఆమె తెలిపారు. సత్తుపల్లి నుండి బిహెచ్ఈఎల్ వయ.. యంజిబిఎస్,ఎస్ ఆర్ నగర్, అమీర్పేట్ , కూకట్పల్లి, మియాపూర్ క్రాస్ రోడ్డు, లింగంపల్లి, ద్వారా బిహెచ్ఈఎల్ వెళుతుంది అని అన్నారు. సత్తుపల్లి నుండి బీహెచ్ఈఎల్ మరియు బీహెచ్ఈఎల్ నుండి సత్తుపల్లి ప్రయాణించే ప్రయాణికులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఈ సందర్భంగా కోరారు.



# అతిక్రమిస్తే కఠిన చర్యలు: పోలీస్ కమిషనర్

## .గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సెక్షన్ 163 బీ ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమలు



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఈ నెల 11 నుండి నిర్వహించనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని మొదటి విడత పోలింగ్ జరిగే కొణిజర్ల, రఘునాధపాలెం, బోనకల్లు, వైరా, చింతకాని, మధిర, ఎర్రుపాలెం మండలలో సెక్షన్ 163 బీ ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ది.09.12.2025 సాయంత్రం 5:00 గంటల నుండి ది. 11.12.2025 న ఓట్ల లెక్కింపు మరియు ఫలితాలు ప్రకటించే వరకు అంక్షలు అమలులో వుంటాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఐదుగురు కంటే ఎక్కువ మంది గుంపులుగా ఉండరాదని పెర్కొన్నారు. అదేవిధంగా ఎవరూ రెచ్చగొట్టేవిధంగా వ్యాఖ్యలు చేయడం, కవ్వింపు చర్యలకు పాల్పడటం చేయరాదని సూచించారు. ఎవరైనా ఎన్నికల నియమాలను ఉల్లంఘించినా/అతిక్రమించినా, చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడైనా డబ్బు, మద్యం ఉచిత కానుకల ద్వారా ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడంతో పాటు ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయకూడదని తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు / ఫారెస్ట్/ కేంద్ర బలగాలు హొంగార్డులు మరియు ఎస్ పీ ఓ లకు నిషేధ అంక్షాలు నుంచి మినహాయింపు వుంటుందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను సిద్ధం చేశామన్నారు. ఎన్నికలలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సెక్షన్ 163 బీ ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ... పారదర్శక ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని అన్నారు.పోలింగ్ సందర్భంగా ఓటర్లకు భద్రత రీత్యా ఎలాంటి సమస్యలు ఎదురైన డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.

1. ఐదుగురు కంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడటం, ఊరేగింపులు చేయడం నిషేధం. 2. పోలింగ్ కేంద్రాలకు కిలోమీటర్ దూరం వరకు ఆత్మరక్షణ పేరుతో కర్రలు, తుపాకులు,మారణాయుధాలతో సంచరించడం నిషేధం. 3. బహిరంగ ప్రదేశాల్లో షామియానాలు, పందిళ్లు వంటి తాత్కాలిక నిర్మాణాలు చేపట్టడానికి అనుమతి లేదు. 4. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆంక్షల సమయంలో మైకులు, స్పీకర్ల ద్వారా పాటలు పెట్టడం, ప్రజలను ఉద్దేశించి ప్రసంగాలు చేయడం నిషిద్ధం.5 . వ్యక్తులు, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్లకార్డులు, చిత్రాలు, గుర్తులు ప్రదర్శించడం, చట్టబద్ధమైన అధికారానికి భంగం కలిగించే లేదా ధిక్కరించే నేరానికి దారితీసే అవకాశం ఉన్న ఏదైనా ప్రసంగం నిషేధం.

# నామినేషన్ ల ఉపసంహరణ, ఏకగ్రీవ ఎన్నికల ఫలితాలు ,పోస్టల్ బ్యాలెట్ల జారీ,వినియోగంపై శిక్షణ

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా, ప్రతినిధి, డిసెంబర్,05)**

నారాయణ పేట జిల్లాలో రెండో విడత ఎన్నికలు జరిగే నారాయణపేట,దామరగిద్ద, ధన్వాడ, మరికల్, మండలాలలోని గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ, ఏకగ్రీవ ఎన్నికల ఫలితాలు, పోస్టల్ బ్యాలెట్ పేపర్లు, పోస్టల్ బ్యాలెట్ జారీ, వినియోగం పై శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు, స్టేజ్-1 స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు (ఆర్వో), జోనల్ అధికారులతో శిక్షణ నిర్వహించారు.శిక్షణ సందర్భంగా స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ మాట్లాడుతూ... ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న పొరపాటు కూడా తీవ్రమైన సమస్యలకు దారితీసే అవకాశం ఉన్నందున, నామినేషన్ల ఉపసంహరణ, ఏకగ్రీవ ఎన్నికల ఫలితాల వెల్లడి, బ్యాలెట్ పేపర్ల పంపిణీ, పోస్టల్ బ్యాలెట్ల జారీ, వినియోగం అత్యంత శ్రద్ధతో, పారదర్శకంగా నిర్వహించాలని ఆయన తెలిపారు. రెండో విడత ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియను శనివారం మధ్యాహ్నం 3 గంటల లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే సింగిల్ నామినేషన్ దాఖలైన వార్డుల, గ్రామ పంచాయతీల ఫలితాలను జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఎన్ వో సీ ఇచ్చిన తర్వాత ప్రకటించాలని, అలాగే నామినేషన్లు ఉప సంహరణ తర్వాత కూడా ఒకే సర్పంచి అభ్యర్థి బరిలో ఉంటే నామినేషన్లు ఉపసంహరించుకున్న అభ్యర్థులు ఎలాంటి అంగ,ధన బలం ప్రలోబాలు తమపై లేవని ఆయా అభ్యర్థులతో డిక్లరేషన్ తీసుకుని ఎన్నికల నియమ నిబంధనలను అనుసరించి ఏకగ్రీవం చేయాలని, అందుకు కూడా నోడల్, కమిటి మెంబర్లు, జిల్లా ఎన్నికల అధికారి అనుమతి ఇచ్చిన తర్వాతే ప్రకటించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. నామినేషన్ ల ఉపసంహరణ తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా, గుర్తుల కేటాయింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేసి తహశీల్దార్ల కు సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఒకవేళ సర్పంచి, వార్డుల అభ్యర్థుల స్థానాలు ఏకగ్రీవం అయితే ఉప సర్పంచి ఎన్నిక కూడా చేయాల్సి ఉంటుందన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటన తర్వాత జిల్లా కేంద్రం నుంచి పోలింగ్ కు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లను ఆయా మండలాల ఎంపీడీవో లు మండల కేంద్రాలకు తీసుకు వస్తారని ఆయన తెలిపారు. ఇక పోస్టల్ బ్యాలెట్ జారీ, వినియోగం గురించి తెలుపుతూ.. రక్షణ దళాల్లో పనిచేస్తున్న సర్వీస్ ఓటర్ల పోస్టల్ బ్యాలెట్లు తప్పనిసరిగా పంపాలని ఆదేశించారు. అయితే, సర్వీస్ ఓటర్ల జాబితాను ముందుగా సంపాదించి, గ్రామపంచాయతీ వారీగా, వార్డు వారీగా వర్గీకరించాలని నోడల్ అధికారులకు ఆయన సూచించారు.





వారి ప్రస్తుత పని స్థలం చిరునామాలను సేకరించి సంబంధిత స్టేజ్-1 ఆర్వోకి పంపాలని ఆదేశించారు. ఎన్నికల డ్యూటీలో ఉన్న ఉద్యోగులు మరియు ప్రీవెంటివ్ డిటెన్షన్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్లు జారీ చేయాలంటే ఫామ్-14 ద్వారా ముందస్తు నమోదు తప్పనిసరి ఆయన స్పష్టం చేశారు. ఈ ఫామ్-14 సమర్పించిన వారికే పోస్టల్ బ్యాలెట్లు ఇవ్వాలని అధికారులకు సూచించారు.ఎన్నికల డ్యూటీలో ఉన్న ఉద్యోగులు సులభంగా ఓటు వేయడానికి ప్రతి మండలంలో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్‌ల జారీ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తగా పనిచేయాలని, ఏమైనా సందేహాలు ఉంటే ఎన్నికల హ్యాండ్‌బుక్‌ను పూర్తిగా చదివి అనుసరించాలని పునర్ఘాటించారు. ప్రత్యక్షంగా ఓటు వేయలేని వారి ఓటు హక్కును రక్షించే ఈ కీలక ప్రక్రియను ఎటువంటి పొరపాట్లు చేయకుండా నిర్వహించడం ప్రతి అధికారికి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. బరిలో నిలిచిన అభ్యర్థుల కు గుర్తుల కేటాయింపులో తెలుగు అక్షర మాల (ఆల్ఫాబెటికల్)ను ఆధారంగా కేటాయించాలని, ఈ ప్రక్రియలో ఎలాంటి చిన్న పొరపాటు కూడా జరగకుండా అధికారులు నిషితంగా పర్యవేక్షణ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు విజయ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, తహసీల్దార్లు, స్టేజ్ 1,2 రిటర్నింగ్ అధికారులు, ఇతర ఎలక్షన్ అధికారులు పాల్గొన్నారు.

## ఆదిల్ పేటలో గ్రామంలో ప్రపంచ నేల ఆరోగ్య దినోత్సవం

**మందమర్రి/ చెన్నూరు డిసెంబర్ 05 అక్షర కలం ప్రతినిధి:-**

మందమర్రి మండలం ఆదిల్ పేట్ గ్రామంలో ప్రపంచ నేల ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం గ్రామపంచాయతీ ఆఫీసులో నిర్వహించిన కార్యక్రమంలో మందమర్రి మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి నేల ఆరోగ్య సంరక్షణ విధానాలపై అవగాహన కల్పించారు. సమస్త జీవకోటికి ఆధారమైన నేలను భవిష్యత్తు తరాల వారికి ఆరోగ్యకరంగా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ముఖ్యంగా రైతు సోదరులు ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, సహజ సిద్ధ వ్యవసాయ విధానాలు పాటించి నేల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయ విధానాలు భాగంగా పశువుల పేడ, పచ్చిరొట్ట, వర్మీ కంపోస్ట్ వంటి వాటిని నేలకు అందించడం, భౌతిక జీవ కీటక నియంత్రణ విధానాలు అవలంబించి అధిక రసాయనాలను నేలకు కలపకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. అవసరమున్న మేరకు మాత్రమే దుక్కి చేయాలని ఎక్కువ లోతుగా దుక్కి చేయరాదని, తద్వారా భూమికి అందించిన రసాయన ఎరువుల అవశేషాలు భూమి పొరల్లో నిలువ ఉండి చౌడు భూములుగా తయారవుతాయని ప్రతి రైతు సరైన సేద్యపు విధానాలను పాటించాలని సూచించారు.



## శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం

### - రౌడీషీటర్లకు మందమర్రి సీఐ హెచ్చరిక

**మందమర్రి/ చెన్నూరు డిసెంబర్ 05 అక్షర కలం ప్రతినిధి:-**

గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు మందమర్రి సర్కిల్ పోలీసులు చర్యలు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా, మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి నేతృత్వంలో పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లందరినీ మందమర్రి సర్కిల్ ఆఫీస్ పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. సీఐ శశిధర్ రెడ్డి రౌడీషీటర్లతో సమావేశమై, ఎన్నికల సమయంలో వారు తప్పనిసరిగా పాటించాల్సిన విధివిధానాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా, ప్రజలను బెదిరించినా, శాంతిభద్రతలకు



భంగం కలిగించే ప్రయత్నం చేసినా ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎన్నికలు ముగిసే వరకు ప్రతి రౌడీషీటర్ పోలీస్ నిఘాలో ఉంటారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని, హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్, కాశీపేట ఎస్ఐ ఆంజనేయులు, మందమర్రి ఎస్సై రాజశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టోకెన్స్ జారీ చేసిన ప్రతి ఒక్కరి నామినేషన్ పత్రాలు స్వీకరించటం జరుగుతుందని అభ్యర్థులు ఆందోళన పడకుండా ఎన్నికల సిబ్బందికి సహకరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు.



**సూర్యాపేట అక్షర కలం**

మఠంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. మఠంపల్లి క్లస్టర్ లో మఠంపల్లి, గుండ్లపల్లి, రఘునాథపాలెం, చౌట పల్లి, బక్కమంతులగూడెం గ్రామాలకు చెందిన సర్పంచ్, వార్డ్ సభ్యుల నామినేషన్ పత్రాలు స్వీకరించటం జరుగుతుందని నామినేషన్ పత్రాలు సమర్పించేందుకు సాయంత్రం 5 గంటలు దాటినా తర్వాత నామినేషన్ కేంద్రం ఆవరణలో ఉన్న ప్రతి ఒక్కరికి టోకెన్స్ జారీ చేయటం జరిగిందని అభ్యర్థులు అందరు సిబ్బంది కి సహకరిస్తే మరో కౌంటర్ ఏర్పాటు చేసి వేగవంతంగా వరుస క్రమంలో నామినేషన్ పత్రాలు తీసుకుంటామని తెలిపారు. అప్పటివరకు అభ్యర్థులకు ఇబ్బంది కలగకుండా కూర్చునేందుకు కుర్చీలు, త్రాగునీరు లాంటి మౌళిక వసతులు ఏర్పాటు చేపించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ మంగ, ఎంపిడిఓ జగదీశ్, అధికారులు తదితరులు ఉన్నారు.

## అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్ ఓ లు నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట అక్షరకలం**

చింతలపాలెం, దొండపాడు, మేళ్లచెర్వు, రామాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలలో ఏర్పాటుచేసిన గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నిక నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ రామాపురం క్లస్టర్లో రామాపురం, యతిరాజపురం తండా,రామాంజనేయ తండా, రేవూరు దొండపాడు క్లస్టర్ లో దొండపాడు, వజీనేపల్లి, గాంధీ నగర్ తండా, పులిచింతల ప్రాజెక్ట్ కాలనీ అలాగే చింతలపాలెం క్లస్టర్ లో చింతలపాలెం, గుడిమల్కాపురం, కొత్తగూడెం,ఎర్ర కుంట తండా అలాగే మేళ్లచెరువు క్లస్టర్ లో మేళ్లచెర్వు, వెల్లటూరు, వెంకట్రాంపురం, ఎర్రగట్టు తండా గ్రామాలకు సంబంధించిన సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నిక నిమిత్తం నామినేషన్ పత్రాలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.నామినేషన్ పత్రాలలో ఏమైనా సందేహాలు ఉంటే ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా అడిగి తెలుసు కోవాలని తప్పులు రాయకూడదని సూచించారు. జిల్లాలో మూడో విడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం చివరి రోజు కాబట్టి ఎక్కువ మంది అభ్యర్థులు నామినేషన్ వేసేందుకు వస్తున్నందున దానికి తగ్గట్లుగా అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా టోకెన్స్ జారీ చేసి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి నామినేషన్ పత్రాలు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. టి పోల్ యాప్ లో నామినేషన్ ల వివరాలను తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్లు రాజేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఎంపీడీవోలు ఆస్కర్ అలీ, రామ చంద్రరావు, ఎంపిఓ భూపాల్ రెడ్డి,ఆర్వోల ఉన్నారు.

## విద్యార్థులకు మానవతా విలువలతో కూడిన విద్య అవసరం.

**ప్రముఖుల జీవిత చరిత్ర పుస్తకాలను వివిధ పాఠశాలకు అందజేసిన విద్యావేత్త లక్కినేని ప్రసాద్.**

**అక్షర కలం/ సత్తుపల్లి**



ప్రఖ్యాతిగాంచిన భారతీయ సంస్కృతి, గొప్పతనం, భారత ప్రముఖుల చరిత్ర, మానవతా విలువలతో కూడిన ప్రముఖుల పుస్తకాలను ప్రముఖ విద్యావేత్త లక్కినేని ప్రసాద్ శుక్రవారం సత్తుపల్లి డివిజన్ లోని పాఠశాలల వారికి అందజేశారు. పాఠశాలలకు అందజేసిన ఒక్కో బండిల్స్ లో 100 వరకు పుస్తకాలు ఉన్నాయి. భారతదేశ చరిత్రకు వన్నెతెచ్చిన మహనీయుల జీవితాలను సరళమైన భాషలో నేటి తరానికి తెలపడానికి ఈ పుస్తకాలు దోహదపడతాయని ఈ సందరరేగా ఆయన పేర్కొన్నారు. వీర వనిత రాణి రుద్రమదేవి, వేయి పడగలు అనే 1000 పేజీల నవలా రచయిత విశ్వనాథ సత్యనారాయణ,స్వాతంత్ర్యం నా జన్మ హక్కు అని చాటిన లోకమాన్య బాలగంగాధర్ తిలక్, భారతదేశపు ఉక్కుమనిషి స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ పటేల్, దేశంలో విద్యాభివృద్ధికి కృషి చేసిన జ్యోతిరావు పూలే, బాల్య వివాహాల నిర్మూలన చేసిన కందుకూరి వీరేశలింగం, విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించిన శ్రీకృష?దేవరాయలు, ఎళీళీషి పుంగవులు రమణ మహర్షి,భారత స్వాతంత్ర సాధన కోసం పోరాడిన విప్లవ వీరుడు వీర సవర్కర్, బ్రిటిష్ వారిపై పోరాటంలో 19 వీర మరణం పొందిన కుదిరంబోస్, చత్రపతి శివాజీ, అశోకుడు, చాణక్య, స్వామి రామానంద తీర్థ, బాలగంగాధర్ తిలక్ తదితర 60 మంది జీవిత చరిత్రలతో కూడిన పుస్తకాలతో పాటు భారతంలో చిన్న కథలు, మన వారసత్వం, మన ఆరోగ్యం మన చేతుల్లో, వేమన శతకం, కృష? శతకం, సుమతి శతకం, భాస్కర శతకం, ఉజ్వల వైజ్ఞానిక పరంపర, 108 నిజాలతో కూడిన భారతీయ ప్రతిభ విశేషాలు తదితర పుస్తకాల పుస్తకాలతో కూడిన కిట్టును అందజేశారు. ఇవి విద్యార్థులకు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.

# జిల్లాలో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా

**. వివరాలు వెల్లడించిన అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్**

**. 300 క్వింటాలు నల్ల బజారుకు తరలింపు**

**. ఎస్సెంటిల్ కామడిటీస్ యాక్ట్ 1955, కేసు నమోదు**





**అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్ 5 :**

జిల్లాలో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై చేపట్టిన ప్రత్యేక కార్యాచరణ వివరాలను జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ శుక్రవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. అదనపు కలెక్టర్ వివరించిన ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై విశ్వసనీయ సమాచారంతో తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ టాస్క్ ఫోర్స్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ అధికారులు 02 డిసెంబర్2025 న సాయంత్రం సుమారు 4:15 గంటల సమయంలో జి.సి.సి.ఎస్ మాండల్ లెవల్ స్టాక్ పాయింట్ (ఎంఎల్ఎస్ పాయింట్), పాల్వంచలో నిఘా ఏర్పాటు చేశారు.ఈ సందరరేగా ఏపీ 20 ఏవి 1899 (బజాజ్ పల్సర్) నెంబర్ గల మోటార్ సైకిల్పై వచ్చిన యువకుడు త్వరలోనే స్టాక్ పాయింట్లోకి ప్రవేశించి, ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్చార్జ్ సత్యవతి డేటా ఎంట్రీ ఆపరేటర్ బనోత్ కృష?కుమార్కు పత్రాలు అందజేయగా, వారు కొంత సమాచారం నమోదు చేసి తిరిగి ఆయనకు అందించారు. ఈ పరిణామంపై అనుమానంతో అధికారులు ప్రధాన గేటు వద్ద అతడిని ఆపి విచారించగా, అతడి పేరు ప్రసాంత్ అని, ఆయన స్టేజ్%--×% కాంట్రాక్టర్ ఎన్. శ్రీనివాస్కు అసిస్టెంట్గా పనిచేస్తున్నట్లు వెల్లడించాడు.ప్రసాంత్ వెల్లడించిన ప్రకారం, వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదామ్, మల్లారం నుండి సరఫరా కావాల్సిన పిడిఎస్ సన్న బియ్యంను, మోటార్ సైకిల్ ద్వారా జిపిఎస్ ట్రాకింగ్ వ్యవస్థను మార్చి, లారీ నం. టీఎస్ 29టి 5139కు సంబంధించిన ట్రక్ చిట్ నంబర్ 4346తో కలిసి జి.సి.సి. స్టాక్ పాయింట్కు తెచ్చి, అక్కడ ఎంఎల్ఎస్ పాయింట్ సిబ్బంది కలయికతో నకిలీ ఎంట్రీలు చేసి తిరిగి పంపారని నిర్ధారించారు. దీంతో అసలు లారీలో ఉన్న 600 సంచుల పిడిఎస్ బియ్యం (300 క్వింటాళ్లు) నల్లబజారుకు మళ్లించినట్లు తేలింది.ఈ వ్యవహారంలో ఎంఎల్ఎస్ పాయింట్ సిబ్బంది పిడిఎస్ డీలర్లు కలిసి పత్రాలలో తప్పుడు నమోదు చేసి ప్రభుత్వానికి భారీ ఆర్థిక నష్టం కలిగించారు. పంచనామా స్వీకార వాంగ్మూలాల ఆధారంగా ప్రసాంత్ను అదుపులోకి తీసుకున్నారు.స్టేజ్%--×% కాంట్రాక్టర్ను కూడా గుర్తింపు.తదుపరి దర్యాప్తులో స్టేజ్%--×% కాంట్రాక్టర్ ఎన్. శ్రీనివాస్ను అదుపులోకి తీసుకుని విచారించగా, ఆయన తన భార్య ఎన్. సరోజా పేరుతో కాంట్రాక్టర్గా పనిచేస్తున్నారని, మణుగూరు చెందిన రైస్ మిల్లర్ నరహరి (ఎం/స్ రమ్యా రైస్ ట్రేడర్స్)కు పిడిఎస్ బియ్యం మళ్లించేందుకు జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను మార్చి లారీలను అతని మిల్లుకు తరలించేవారని ఒప్పుకున్నారు. ప్రతి లారీకి రూ. 50,000/- చొప్పున ఐదు మార్లు పంపినట్లు చెప్పారు.లారీ డ్రైవర్ అదుపులోకి టీఎస్ 29టీ 5139 నెంబర్ గల లారీని నగిరిపేట అవుట్స్కర్ట్స్లో గుర్తించి, డ్రైవర్ అనిల్ కుమార్ను విచారించగా, రైస్ మిల్లర్ సూచనల మేరకు లారీ నిలిపివేసినట్లు అంగీకరించాడు. లారీ స్వాధీనం చేసుకుని పంచుల సమక్షంలో పిడిఎస్ బియ్యం రికవరీ చేశారు. ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్ సిబ్బంది, పిడిఎస్ డీలర్లు కూడా ప్రమేయం తదుపరి దర్యాప్తులో ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్చార్జ్ సత్యవతి, డేటా ఎంట్రీ ఆపరేటర్ కృష?కుమార్ ఇద్దరూ ఒప్పుకుని, హమాలి నాగరాజు సహకారంతో పలు ఫేర్ప్రైస్ షాప్ డీలర్ల ఒత్తిడికి లోనై నకిలీ ఎంట్రీలు చేసినట్లు వెల్లడించారు.డీలర్లు పిడిఎస్ బియ్యం అందుకున్నట్లుగా బయోమెట్రిక్ సంతకాలు చేసి, అసలు బియ్యం మాత్రం పొందలేదని తేలింది. లారీకి నకిలీ రసీదుల కోసం ఎంఎల్ఎస్ సిబ్బంది లంచాలు కూడా స్వీకరించినట్లు విచారణలో తెలిసింది.ఆపరేషన్కు సంబంధించిన మొత్తం దర్యాప్తు వివరాలు దర్యాప్తులో ఇప్పటివరకు పిడిఎస్ బియ్యం మళ్లింపులో ఒక మాఫియా రింగ్ పనిచేస్తున్నట్లు భారీ స్థాయిలో ప్రభుత్వానికి, ప్రజలకు నష్టం జరిగిందని ఈ వ్యవహారం క్రిమినల్ బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్ (316(5)), మిస్చీఫ్ (324(3)), మోసం (318(5)), క్రిమినల్ కుట్ర (61(2) %దీచీూ%) కింద నేరమని తగిన సాక్ష్యాలతో నిర్ధారించబడింది.

అలాగే వారు ఎస్సెంటిల్ కామడిటీస్ యాక్ట్ %--%1955, తెలంగాణ స్టేట్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం (కంట్రోల్) ఆర్డర్ %--%2016 నిబంధనలను ఉల్లంఘించినట్లు స్పష్టమైంది.చట్టపరమైన చర్యలు ఈ వ్యవహారంపై సంబంధిత నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఫిర్యాదు నమోదు చేసాము. సంబంధిత చట్టాల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టబడనున్నాయి.ఈ సమావేశంలో డి సి ఓ ప్రేమ్ కుమార్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, అంజయ్య ఓ ఎస్ డి పాల్గొన్నారు.

# ఖర్చు నాది... మద్దతు మీది

**సర్పంచ్ రిజర్వేషన్ లో నిరాశ "సెకండ్ పవర్" తో ఆశ**

**ఉపసర్పంచ్ పదవితో రాజకీయ భవిష్యత్తును నిర్మించుకునే అవకాశం...**

**ఎన్నికలకు ముందే లక్షలరూపాయలతో ఒప్పందాలు..?**

**పార్టీలు పక్కన బెట్టి.. రహస్య సమీకరణాలు**



**అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్ 5:**

భద్రాద్రి జిల్లా పలుచోట్ల సర్పంచ్ పదవికి మించి పోటీ సర్పంచ్ రిజర్వేషన్లు ఆశావాహులకు నిరాశ కల్పించగా, ఉప సర్పంచ్ పీఠంపై అందరి కన్ను పడింది. సర్పంచ్గా పోటీ చేసే అవకాశం రాకపోవడంతో జిల్లాలో పలువురు నాయకులు 'సెకండ్ పవర్ సీటు' వైపు దష్టి సారించారు. వార్డు రిజర్వేషన్లు అనుకూలంగా రావడంతో, సభ్యుల మద్దతు కోసం లక్షల రూపాయలతో ముందుగానే ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. కొన్నిచోట్ల పార్టీలను పక్కనపెట్టి వ్యక్తిగత బంధాలు, ఆర్థిక హామీలతో వార్డు సభ్యులను తమవైపు తిప్పుకునేందుకు అభ్యర్థులు భారీగా కసరత్తు చేస్తున్నారు. గ్రామస్థాయి పాలనలో ఉప సర్పంచ్ పదవికి ఉన్న చెక్ పవర్, నిర?యాధికారం, ప్రభావం కారణ ంగా ఈసారి పోటీ సర్పంచ్ రేసుకు మించినంత తీవ్రంగా కనిపిస్తోంది. ఉప సర్పంచ్ పదవి చేపట్టి రాజకీయాల్లో చక్రం తిప్పాలన్న ఆత ృతతో అభ్యర్థులు పరుగులు పెడుతున్నారు. సర్పంచ్ తర్వాత 'ఉప'కు ప్రాధాన్యం.. గ్రామస్థాయి పాలనలో సర్పంచ్ తర్వాత అత్యంత ప్రభావవంతమైన పదవి ఉప సర్పంచ్కే దక్కుతుంది. అభివృద్ధి పనుల పరిశీలన, పంచాయతీ నిర?యాల్లో చురుకై న పాత్ర కారణంగా ఈ పదవి రాజకీయాల్లో మంచి స్థానం కల్పిస్తోంది. ఈసారి అయితే ఉప సర్పంచ్ పోటీ కూడా సర్పంచ్ రేసును తలదన్నేంత స్థాయిలో మారింది. ఎలాగైనా ఉప సర్పంచ్ పీఠాన్ని కై వసం చేసుకుని గ్రామ రాజకీయాల్లో చక్రం తిప్పాలంటే ఇదే గోల్డెన్ ఛాన్స్గా భావిస్తున్నారు. ఉప సర్పంచ్ పీఠం చుట్టూ నెలకొంటున్న హడావుడి గ్రామ రాజకీయాల్లో హీట్ పెరిగేలా చేస్తోంది. మేజర్ పంచాయతీలు, ఆదాయ వనరులు కలిగిన జీపీలపైనే ఎక్కువగా గురి పెడుతున్నారు. పార్టీ నాయకత్వం..నిఘా వర్గాల ఆరా వార్డు స్థాయిలో వేగంగా మారుతున్న సమీకరణాల నేపథ్యంలో వార్డు అభ్యర్థుల కదలికలు, సమావేశాలు, ఆర్థిక హామీలు, అభివృద్ధి వాగ్దానాలకు సంబంధించి పార్టీలకు చెందిన నాయకత్వంతో పాటు నిఘా విభాగాలు కూడా ఆరా తీస్తున్నట్లు సమాచారం. ఎవరు ఎవరిని కలుస్తున్నారు, ఏ వార్డులో ఎవరు ప్రభావం చూపుతున్నారు, ఎవరి మీద ఒత్తిడి పెరుగుతోంది అన్న విషయాలను పార్టీలు నిశితంగా గమనిస్తున్నాయి. ఉపసర్పంచ్ పీఠం ద్వారా గ్రామ రాజకీయాల్లో పట్టుకోసం జరుగుతున్న ఈ రహస్య రచ్చ పార్టీ అధినాయకత్వానికి తలనొప్పిగా మారే అవకాశం లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. గ్రామంలో వార్డుల సంఖ్య ఆధారంగా ఉప సర్పంచ్ కోసం ఉబలాట పడిపోతున్న పలువురు ఆశావహులు వార్డు సభ్యులకు ఎన్నికల ఖర్చులకు సంబంధించి ముందుగానే కొంత సొమ్ము ముట్టజెబుతూ ఒప్పంద పత్రాలు రాయించుకుంటున్నారనే ప్రచారం వినిపిస్తోంది. వార్డు మెంబర్గా విజయం సాధించిన తర్వాత ఉప సర్పంచ్గా ఎన్నుకునే సమయంలో ఓటు తనకే వేయాలన్న హామీ ఇప్పుడే తీసుకుంటున్నారనే చర్చ రాజకీయ వేడిని పెంచుతోంది. పార్టీలను పక్కన పెట్టి మెజార్టీగా వ్యక్తిగతంగా కలిసేవారితోనే అవగాహన కుదుర్చు కోవడం ఈసారి ప్రధాన ధోరణిగా కనిపిస్తోంది. గత ఏడాదిన్నరగా పర్యటనలు, పబ్లిసిటీలతో లక్షల్లో ఖర్చు చేసిన ఆశావాహులు సర్పంచ్ పదవులకు వచ్చిన రిజర్వేషన్లు చాలామందికి అనుకూలించకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. ఏళ్ల తరబడి నిరీక్షణపై రిజర్వేషన్లు నీళ్లు చల్లడంతో రాజకీయ భవిష్యత్తును ని లబెట్టుకోవాలంటే ఉప సర్పంచ్ పీఠమే శరణ్యమని భావిస్తూ... ముందస్తు కసరత్తు మొదలుపెట్టారు.

## బాలల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి...

**నల్లగొండ అక్షర కలం**

ఐసిడిఎస్ సూపర్వైజర్ జయమ్మ అన్నారు. శుక్రవారం 22వ వార్డు లో బాలల పరిరక్షణ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ బాలల హక్కుల కోసం ప్రతి ఒక్కరు కృషి, నేటి పాలలే రేపటి పౌరులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపియు మహేష్,వార్డ్ అధికారి మేఘన, అంగన్వాడీ టీచర్లు జ్యోతి, సాబెరా, కవిత, ఆర్పీలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు




## ఘనంగా వంగాల బాల నరసయ్య గౌడ్ 15వ వర్ధంతి

వలిగొండ డిసెంబర్ 05 అక్షరకలం:మండల పరిధిలోని నెమలి కాల్వ గ్రామానికి చెందిన పారిశ్రామిక వేత్త మాజీ సర్పంచ్ వంగాల బాల నర్సయ్య గౌడ్ 15వ వర్ధంతి వేడుకలను కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి హాజరై బాల నర్సయ్య గౌడ్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ వంగాల బాల నర్సయ్య గౌడ్ గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన లేని లోటు తిరనిదిదని అన్నారు.అనంతరం గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఆయన వెంట కుటుంబ సభ్యులు వంగాల వెంకన్న,వంగాల రోహిత్ గౌడ్, మండల అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి,మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్,పైళ్ళ రాజవర్ధన్ రెడ్డి,పనుమటి మమత మాజీ సర్పంచి వంగాల బిక్షపతి,సురకంటి వెంకట్ రెడ్డి,ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి,బందుల రమేష్, రేగు మల్లేష్,నిలుగొండ వెంకటేష్,వంగాల ఆంజనేయులు,రాజు,సత్య నారాయణ,కాసుల కృష?,వాసుదేవ్ గౌడ్,కాసుల వెంకన్న గౌడ్,ఎండి సలీం, మరియు ఆయన అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# "ఆత్మ నిరర్ భారత్" ద్వారా స్వదేశీ రక్షణ పరికరాల ఉత్పత్తిని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి కార్యాచరణ చేపట్టింది..?

**రక్షణ ఉత్పత్తి, ఎగుమతి ప్రమోషన్ విధానం (డిపి ఈపిపి)-2020 వివరాలేంటి?**

**దేశీయ తయారీదారులకు సబ్సిడీ, ప్రోత్సాహకాలిస్తున్నారా?**

**రక్షణ సముపార్జన ప్రక్రియకు కేంద్రం ఏమైనా సవరణలు చేసిందా?**

**లోక్ సభలో కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

**లిఖితపూర్వక సమాధానమిచ్చిన కేంద్ర సహాయ మంత్రి సంజయ్ సేథ్**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఆత్మ నిరర్ భారత్ ప్రచారం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం స్వదేశీ రక్షణ పరికరాల ఉత్పత్తిని పెంచేందుకు ఎలాంటి కార్యాచరణను ఆచరిస్తోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా శుక్రవారం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. రక్షణ ఉత్పత్తి, ఎగుమతి ప్రమోషన్ విధానం (డీపీఈపీపీ)-2020 వివరాలేంటని, దేశీయ తయారీదారులకు సబ్సిడీ, ప్రోత్సాహకాల గురించి, రక్షణ సముపార్జన ప్రక్రియకు కేంద్రం ఏమైనా సవరణలు చేసిందా..? వివరాలు తెలపాల్సిందిగా కోరారు. దీనికి కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.



**రక్షణ రంగంలో స్వావలంబన దిశగా కొన్నేళ్లుగా కేంద్రం చర్యలు..**

దేశ రక్షణ పరికరాల తయారీలో స్వదేశీ రూపకల్పన, పరిశోధనాభివృద్ధిని ప్రోత్సహించేందుకు గత కొన్నేళ్లుగా కేంద్ర ప్రభుత్వం ఆత్మ నిరర్ భారత్ ప్రచారం ద్వారా స్వదేశీ ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ తెలిపారు. రక్షణ సముపార్జన విధానం (డీఏపీ)-2020 కింద మనదేశ వనరులకు, ఐడిడిఎం రూపొందించిన వాటికే ప్రాధాన్యమిస్తున్నామని పేర్కొన్నారు.

**509 సేవలు, 5,012 వస్తువులతో స్వదేశీకరణ జాబితా..**

మొత్తం 509 సేవల అంశాలు, 5,012 వస్తువులతో కూడిన ఐదు సానుకూల స్వదేశీకరణ జాబితాలతో పరిమితికి మించి దిగుమతులపై నిషేధం విధించినట్లు పేర్కొన్నారు. స్వదేశీకరణను ప్రోత్సహించడానికి లైసెన్సింగ్ విధానాన్ని, ప్రభుత్వ మార్గంలో 100 శాతం వరకు ఎఫ్ డీఐని విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విధానాన్ని సరళీకరించి, మన సూక్ష్మ, చిన్న మరి మధ్య తరహా సంస్థలు( ఎంఎస్ఎం ఈ) పాల్గొని ఐడెక్స్ పథకాలతో డిఫెన్స్ ఎక్సలెన్స్ ఆవిష్కరణలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

**రెండు రక్షణ పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటు, ఆర్థిక సహాయ నిధి సౌలభ్యం**

దేశంలో రక్షణ తయారీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఉత్తరప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో రెండు రక్షణ పారిశ్రామిక కారిడార్లను ఏర్పాటు చేసినట్లు కేంద్ర సహాయ మంత్రి పేర్కొన్నారు. లైసెన్సింగ్ అగ్రిమెంట్ ఫర్ ట్రాన్స్ఫర్ ఆఫ్ టెక్నాలజీ ( ఎల్ఏటిఓటి), డెవలప్మెంట్ కం ప్రొడక్షన్ పార్ట్నర్ ( డిసిపిపీ ) ద్వారా డిఆర్డిఓ అభివృద్ధి చేసిన టెక్నాలజీని పరిశ్రమలకు బదిలీ చేస్తున్నామని, భారతీయ పరిశ్రమలకు ఆర్థిక సహాయం అందించే టెక్నాలజీ డెవలప్మెంట్ నిధి (టీడిఎఫ్)ని ప్రారంభించామని, డి ఆర్ డి ఓ వెబ్ సైట్ లోని పేటెంట్ల వివరాలను పరిశ్రమల్లో వినియోగానికి ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. రక్షణ ఉత్పత్తి మరియు ఎగుమతి ప్రోత్సాహక విధానం (డీపిఈపిపీ)-2020 ముసాయిదా దశలోనే ఉందని, స్వదేశీకరణను ప్రోత్సహించేందుకు రక్షణ సమపార్జన విధానం (డిఎపి)ని ఎప్పటికప్పుడు సవరించుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు వివరించారు.


# సూపర్ ఫాస్ట్ రైళ్లకు హాల్టింగ్ కల్పించండి

**రద్దయిన రైళ్లను పునరుద్ధరించండి**

**- రైల్వే మంత్రి అశ్విని వైష?వ్ కు వద్దిరాజు వినతి**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

జిల్లా కేంద్రంతో పాటు వర్తక, వ్యాపార కేంద్రంగా ఉన్న ఖమ్మంలో పలు సూపర్ ఫాస్ట్ రైళ్లకు హాల్టింగ్ సదుపాయం కల్పించాలని, కోవిడ్ వ్యాప్తి సమయంలో జిల్లాలో రద్దు చేసిన పలు ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని రైల్వే మంత్రి అశ్విని వైష?వ్ ను బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం పార్లమెంట్ ఆవరణలో రైల్వే మంత్రిని కలిసి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించిన రైల్వే సమస్యలపై వినతి పత్రం అందజేశారు. బీహార్, ఢిల్లీ, రాజస్థాన్ వైపు వెళ్లే ప్రయాణికులకు సౌలభ్యంగా గయా మాస్, స్వర? జయంతి, జైపూర్ ఎక్స్ ప్రెస్ రైళ్లను ఖమ్మంలో నిలపాలని విజ్ఞప్తి చేశారు. ఇరుముడి ధరించి, అయ్యప్ప సన్నిధానం శబరిమలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ఖమ్మంలో కేరళ ఎక్స్ ప్రెస్ కు హాల్టింగ్ సదుపాయం కల్పించాలని కోరారు. గార్ల రైల్వే స్టేషన్లో శాతవాహన, ఇంటర్ సిటీ రైళ్లను ఆపడంతో పాటు స్టేషన్ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కోవిడ్ వ్యాప్తి సమయంలో ఉమ్మడి జిల్లాలో రద్దు చేసిన కాజీపేట - విజయవాడ, డోర్నకల్ - భద్రాచలం, కాజీపేట - మణుగూరు, కొల్లాపూర్ ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని, కాకతీయ ప్యాసింజర్ రైలుకు తడికలపూడి, చీమలపాడు, బేతంపూడి స్టేషన్లలో హాల్టింగ్ సదుపాయం కల్పించాలని వినతి పత్రంలో కోరారు. కాజీపేట-విజయవాడ ప్యాసింజర్ రైలు తిరుపతి వరకు పొడిగించి తిరుమల వెళ్లే భక్తుల ఇబ్బందులు తొలగించాలని, భద్రాచలం రోడ్ నుంచి సికింద్రాబాద్ కు ఉదయం పూట మరో రైలును మంజూరు చేయాలని ఎంపీ రవిచంద్ర కోరారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.



# నామినేషన్ స్వీకరణ కేంద్ర్రాలను సందర్శించిన కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్

**అక్షర కలం/ సత్తుపల్లి:**

గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ సందర్శించారు. వెంసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వేంసూరు, మర్లపాడు, వెంకటాపురం నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించి, ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. నామినేషన్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును పర్యవేక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు.



# జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు గద్దల సిరి ఎంపిక

**- అభినందించిన కోచ్ ఓలేటి సాంబమూర్తి, సాహితీ కళాశాల యాజమాన్యం**

**- ఈనెల 25 నుండి చెన్నైలో జరగే జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ లో సిరి తన ప్రతిభను చాటనుంది**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: తెలంగాణ రాష్ట్రం తరుపున జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ టేబుల్ టెన్నిస్ పోటీలకు ఖమ్మం సాహితీ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని గద్దల సిరి అత్యంత ప్రతిభను కనబరిచి శుక్రవారం జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈనెల 25వ తేదీ నుండి చెన్నై (తమిళనాడు) వేదికగా జరగనున్న ప్రతిష్టాత్మకమైన జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ లో సిరి తన ప్రతిభను చాటనుంది. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారిని గద్దల సిరి ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిత్యం సాధనలో తన ఆటతీరుతో జాతీయస్థాయి జట్టులో చోటు దక్కించుకోవడం ఖమ్మం జిల్లాకే గర్వకారణమని కోచ్ ఓలేటి సాంబమూర్తి అన్నారు. జాతీయస్థాయి పోటీలకు క్రీడాకారిని సిరి ఎంపిక కావడం పట్ల జిల్లా క్రీడా, యువజన అధికారి సునీల్ కుమార్ రెడ్డి, జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయకుమార్, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి యాస రామారావు, స్కూల్ గేమ్స్ అడ్వైజర్ సైదులు సిరిని అభినందించారు. టేబుల్ టెన్నిస్ క్రీడలో సిరిని అత్యుత్తమంగా తీర్చిదిద్దటంలో ఖమ్మం పటేల్ స్టేడియం టేబుల్ టెన్నిస్ కోచ్ సాంబమూర్తి చేసిన కృషి, టేబుల్ టెన్నిస్ క్రీడ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని సిరి తల్లిదండ్రులు ప్రత్యేకంగా కొనియాడారు. ఆయన శిక్షణలోనే తమ కూతురు సిరి ఈ స్థాయికి చేరుకున్నదని కోచ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారిణి గద్దల సిరి మాట్లాడుతూ... జాతీయస్థాయిలో స్థానం సంపాదించడం నా కల అని, ఆదే అవకాశం రానే వచ్చిందన్నారు. ఇది ఒక గొప్ప గౌరవంగా భావిస్తానని, అందుకు మా కోచ్ సాంబమూర్తికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. దీనికి కృషి, పట్టుదల, సరైన మార్గనిర్దేశం ఎంతో అవసరమన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో చక్కని ఇండోర్ స్టేడియం, క్రీడాకారుల పట్ల ఆశక్తి కలిగిన ప్రభుత్వ అధికారులు సునీల్ కుమార్ రెడ్డి, క్రీడాకారులకు తోడ్పాటును అందించే టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాలసాని విజయ్ కుమార్, టేబుల్ టెన్నిస్ జిల్లా కార్యదర్శి ఓలేటి సాంబమూర్తి కోచ్ లు మాకు దొరకటం మా అదృష్టంగా భావిస్తున్నామని వారికి క్రీడాకారుల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.






# గెలుపు వైపు దూసుకెళ్తున్న బొంత రమణ





**అక్షర కలం/భద్రాచలం**

భద్రాచలం గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ మరింత ఉత్సాహంగా కొనసాగిస్తోంది. ఈ ప్రచార కార్యక్రమాల్లో గౌరవ తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య క్రియాశీలకంగా పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఉత్సాహం నింపుతున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో భద్రాచలంలోని బ్రహ్మంగారి గుడి పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పుణ్యం కృష? ని, మూడో.వ వార్డు సభ్యురాలిగా పోటీ చేస్తున్న బొంత రమణ, పదిహేడో వ వార్డు సభ్యురాలిగా పోటీ చేస్తున్న భూలక్ష్మి వార్డు సభ్యురాలిగా పోటీ చేస్తున్న శ్రీమతిని, అలాగే పద్దెనిమిదో వ వార్డు సభ్యురాలిగా పోటీ చేస్తున్న జగ్గా కుమారిని అత్యధిక ఓట్ల మెజారిటితో గెలిపించాలని కోరుతూ, అభ్యర్థుల గుర్తులతో కూడిన బ్యాలెట్ నమూనాలను ఇంటింటా పంపిణీ చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో క్యాంపెయినింగ్ కార్యక్రమాలు ఉత్సాహంగా కొనసాగాయి.

# అహెలే సున్నతుల్ జమాత్ మజీద్ సదర్ గా ఇంతియాజ్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 05:**

జిల్లాలోని మందమర్రి పట్టణంలోని మార్కెట్ లో గల మజీద్ అస్ర అహేలే సున్నతుల్ జమాత్ మజీద్ నూతన సదర్ గా ఇంతియాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మజీద్ లో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు ఇంతియాజ్ ను మజీద్ నూతన సదర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మజీద్ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖమర్, అజీజ్, సజ్జు, షబ్బర్, యాకూబ్, యూసఫ్, లు పాల్గొన్నారు.



# కలెక్టర్ మా గ్రామానికి న్యాయం చేయాలి.

**. దంతెలబోరా ఎస్సీ కాలనీ గ్రామపంచాయతీ ప్రజలు**





**అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 5 :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం దంతెలబోరా ఎస్సీ కాలనీ గ్రామపంచాయతీలో 609 ఓటర్లు కలిగి ఉన్నారు అందులో ముగ్గురు ఎస్టీకి సంబంధించిన ఒక కుటుంబం ఉంది, గత పోయిన ఎలక్షన్లలో మా గ్రామం తరపు నుంచి ఆ ఒకరిని సర్పంచ్ గా ఎన్నుకున్నాము, అదేవిధంగా ఈ సంవత్సరం మా గ్రామ పంచాయతీ నుంచి స్థానికంగా ఉండే ఎస్టి సర్పంచి అభ్యర్థులతో వారితో నామినేషన్ వేయించడం జరిగినది, మా గ్రామంలో ఉన్నటువంటి ముగ్గురు వెయ్యాల్సిన వారు నామినేషన్ ఐదుగురు సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ వేశారు, గ్రామస్తులు అయోమయకంలో తేలిపోయారు గ్రామంలో ఉన్నది ముగ్గురు సర్పంచ్ అభ్యర్థులు అయితే ఐదుగురు ఎలా వేశారని ఆర్వో ని నిలదీయడం జరిగినది, పక్కన ఉన్న స్థానిక గ్రామపంచాయతీ నాయకులు వారి స్వలాభం కోసం పక్క రాష్ట్రం నుంచి వచ్చిన గుత్తి కోయాలని, వారికి ఎటువంటి సర్టిఫికెట్ లేకుండా ఎమ్మార్వో గారు క్యాస్ట్ సర్టిఫికెట్ ఇవ్వకపోయినా గానీ, స్థానిక రాజకీయ నాయకులు, గెస్ట్ ఆఫీసర్లు, సంతకాలతో పక్క రాష్ట్రం నుంచి వచ్చినటువంటి ఎస్టి వారు కాకపోయినా గానీ వారితో దంతెలబోరా ఎస్సీ కాలనీ గ్రామపంచాయతీలో నామినేషన్ వేయించడం జరిగినది, దీనికి సంబంధించిన స్థానిక రాజకీయ నాయకులు, గెజిటెడ్ డాక్టర్, లెక్చరర్, ఆర్వో ముగ్గురు కుమ్మక్కయి, అమాయక ప్రజలైనటువంటి వారితోపాటు నామినేషన్ వేయించడం జరిగినది, ఏ ఆధారం లేకుండా ఎటువంటి క్యాస్ట్ సర్టిఫికెట్ లేకుండా, నామినేషన్ ఓకే చేసిన ఆర్వో పైన, గెజిటెడ్ డాక్టర్, లెక్చరర్, స్థానిక రాజకీయ నాయకులు, వీరిపైన ఎస్సీ ఎస్టీ కేసు ఫైలు చేసి మా గ్రామానికి న్యాయం చేయాలని కలెక్టర్ ని గ్రామస్తులు అందరం కోర్చున్నాము, అదే తప్పుడు పత్రాలతో నామినేషన్ వేసిన వారు ఎన్నికలు ఉంటే, గ్రామస్థలం అందరం తీర్మానం చేసుకొని మా గ్రామ పంచాయతీలో ఎలక్షన్ జరగకుండా అందరం కలిసి నిలిపివేస్తామని కలెక్టర్ కి విజ్ఞప్తి చేస్తున్నాము.

# బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీగా మహమ్మద్ నజీర్

**అక్షరకలం నల్గొండ టౌన్**

బిఆర్ఎస్ పార్టీ నల్గొండ పట్టణ మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీగా మహమ్మద్ నజీర్ నియామకమయ్యారు. శుక్రవారం నల్గొండ పట్టణ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నల్లగొండ మాజీ శాసనసభ్యులు, నలగొండ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ కంచర్ల భూపాల్ రెడ్డి నల్లగొండ పట్టణ 17వ వార్డు, పద్మా నగర్ కు చెందిన మహమ్మద్ నజీర్ ను బి ఆర్ ఎస్ పార్టీ నల్లగొండ పట్టణ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శిగా పార్టీ ఆదేశాల మేరకు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాసరెడ్డి, పెండెం ధనుంజయ నేత, తదితరులు ఉన్నారు.



# భారత రాజ్యాంగానికి, సామాజిక సమానత్వం కోసం శ్రమించిన మహానుభావుడు డాక్టర్, బిఆర్ అంబేద్కర్

## నేడు డాక్టర్, బిఆర్ అంబేద్కర్ వర్ధంతి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 05:**

భారత రాజ్యాంగానికి శిల్పి, సామాజిక సమానత్వం కోసం అపారంగా శ్రమించిన మహానుభావుడు డాక్టర్, బిఆర్ అంబేద్కర్ వర్ధంతి ప్రతి సంవత్సరం డిసెంబర్ 6న దేశవ్యాప్తంగా అత్యంత గౌరవంతో నిర్వహించబడుతుంది. డిసెంబర్ 6న ఆయన సేవలను స్మరించుకునే రోజు మాత్రమే కాదుబీ ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగడానికి మనం సంకల్పించే రోజు కూడా.మరణించిన రోజుడాక్టర్, బిఆర్ అంబేద్కర్ డిసెంబర్ 6, 1956న ముంబైలో నిశ్శబ్దంగా కన్నుమూశారు. దేశం మొత్తం తీవ్ర విషాదంలో మునిగిపోయింది, ఎందుకంటే ఆయన మరణంతో దేశం ఒక అసాధారణ చింతకర్తను కోల్పోయింది.

### మరణానికి ప్రధాన కారణాలు

జీవితాంతంలో డా అంబేద్కర్ ఆరోగ్యం బలహీనపడింది. ఆయనకు సంవత్సరాల తరబడి మధుమేహం తీవ్రంగా ఉండేది. నాడీ సంబంధిత సమస్యలు ఆయన శరీరాన్ని మరింత బలహీనపరిచాయి. తీవ్రమైన నడుము నొప్పి, నిద్రలేమి, గుండె పనితీరు తగ్గడం వంటి ఆరోగ్య సమస్యలు కలిసివచ్చాయి. పైకి ఇవన్నింటితో పాటు, జీవితాంతం నిరంతరంగా చేసిన కఠిన సమాజపరమైన క ృషి ఆయన శారీరక శక్తిని తగ్గించింది. ఈ కారణాల సమగ్ర ప్రభావంతో ఆయన మరణించారు.అంబేద్కర్



సేవలురాజ్యాంగ నిర్మాత భారత దేశం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేఛ్ఛే న్యాయం లభించాలనే ద ృక్పథంతో ఆయన రాజ్యాంగాన్ని రూపొందించారు.అణచివేత, వివక్ష, అసమానతలను నిర్మూలించడానికి రాజ్యాంగంలో పటిష'మైన రక్షణలు కల్పించారు.సామాజిక సమానత్వం కోసం పోరాటం, పేదలు, అణగారినవారు, మహిళలు వంటి విభిన్న వర్గాల కోసం సమాన అవకాశాలు కల్పించడమే ఆయన జీవిత ధ్యేయం.విద్యాయుతులవ్వాలి, సంఘటితమవ్వాలి, పోరాడాలి అనే ఆయన పిలుపు సామాజిక న్యాయానికి మూలం.ఆర్థిక ఆలోచనలుదేశ ఆర్థిక నిర్మాణం, బ్యాంకింగ్ వ్యవస్థ, నీటి వనరుల అభివ ృద్ధిలో ఆయన చేసిన సూచనలు ఇప్పటికీ ప్రాముఖ్యతను కోల్పోలేదు.ఈ రోజుల్లో ఆయన ఆలోచనల ప్రాముఖ్యతసమాజంలో అసమానతలు ఇంకా ఉన్న నేపథ్యంలో, అంబేద్కర్ సిద్ధాంతాలు ఈ రోజుల్లో అత్యంత అవసరమైనవి.విద్యా సాధన, మహిళా శక్తివంతం, హక్కులపై అవగాహన, వివక్షకు వ్యతిరేక చర్య ౨ ఇవన్నీ ఆయన చూపిన మార్గాలు.ముగింపుడా, బిఆర్ అంబేద్కర్ వర్ధంతి అనేది ఒక మహాత్ముని స్మరణ మాత్రమే కాదుబీ ఆయన ఆలోచనలను మన జీవితాల్లో ఆచరణలో పెడదాం అనే సంకల్పదినం.సమానత్వం, న్యాయం, స్వాభిమానంతో నిండిన సమాజ నిర్మాణం ఆయన కల.ఆ కలను నిజం చేసుకోవడం మనందరి బాధ్యత.

**తెలంగాణ బలహీనవర్గాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, అడ్వకేట్, రాజలింగు మోతె**

# కె.వి.కే గడ్డిపల్లిలో పకృతి వ్యవసాయంపై కిసాన్ మేళా

**అక్షర కలం సూర్యాపేట**

క ృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి లో శుక్రవారం నాడు నిర్వహించిన ప్రపంచ మ ృత్తిక దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రక ృతి వ్యవసాయంపై కిసాన్ మేళాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ. జి శ్రీధర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారని కే.వి.కే సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇన్చార్జ్ శ్రీ డి. నరేశ్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మొదటగా వ్యవసాయ ప్రదర్శనను శ్రీ.జి. శ్రీధర్ రెడ్డి గారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు తర్వాత ప్రదర్శనలో ఏర్పాటు చేసిన డెమోస్ అని చూసి రైతులకు ఉపయోగపడే ప్రక ృతి వ్యవసాయాన్ని తిలకించారు.వారు మాట్లాడుతూ నేలను (మట్టి) పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకతపై ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక ద ృష్టి సారిస్తున్నారు అన్నారు,ఆరోగ్యకరమైన నేలలు ఆరోగ్యకరమైన నగరాలకు పునాది, భవిష్యత్ నాంది అన్నారు. రైతులు సేంద్రియ ఎరువులు జీవ సంబంధ పురుగు మందులు పచ్చిరొట్ట, జీవన ఎరువులు ఉపయోగించాలి. సమగ్ర వ్యవసాయ పద్ధతులను పాటించి నేల కోతను అరికట్టాలి. నీటి వినియోగాన్ని సమర్థవంతంగా చేపట్టాలి. భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలి. నేలను కప్పి ఉంచే పద్ధతిని అనుసరించాలి. పంట మార్పిడి, అంతరపంటలు, సాగు విధానాల కొనసాగింపుతో నేత కోతను అరికట్టవచ్చు అని రసాయనక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే సీనియర్ సైంటిస్ట్ అండ్




హెడ్ ఇన్చార్జ్ శ్రీ డి. నరేశ్ మాట్లాడుతూ రైతులు కేవలం ఒకే రకమైన పంటలు వేసుకోకుండా సమగ్ర వ్యవసాయ విధానాలను పాటిస్తూ అధిక దిగుబడులను సాధించవచ్చని తెలిపారు. నేల సారవంతం తగ్గడానికి గల కారణాలు, నేల ఆరోగ్య పరిరక్షణకు పాటించవలసిన పద్ధతుల గురించి తెలిపారు. అలాగే సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు అవలంబిస్తూ నేల ఆరోగ్యన్ని కాపాడుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో నేల పరిరక్షణకై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు భూసార ఆరోగ్య పత్రాలను పంపిణీ చేయడం జరిగింది. అలాగే సేంద్రియ వ్యవసాయం చేసే రైతులకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జి. శ్రీధర్ రెడ్డి, కే.వి.కే శాస్త్రవేత్తలు డీ.నరేష్, సి.హేచ్. నరేష్, ఎ.కిరణ్, పి. అక్షిత్ సాయి, యన్ సుగంధి, నూతనకల్ మండల వ్యవసాయ అధికారి కే . మల్లారెడ్డి, కంప్యూటర్ ప్రోగ్రామర్ ఏ. నరేశ్, సూపర్డెంట్ ఉపేందర్, స్టెనో ఎం.సైదులు ఇఫ్కో జిల్లా మేనేజర్ ఏ. వెంకటేశ్, రైతులు మరియు వ్యవసాయ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమ పథకాలు

## కాంగ్రెస్ అభ్యర్థులనే సర్పంచులుగా గెలిపించాలి

## అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ చేసింది ఏమీ లేదు

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## తిప్పర్తి, జొన్నలగడ్డ గూడెం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం

**అక్షరకలం నల్గొండ**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివ ృద్దె ధ్యేయంగా ముందుకు పోతుందని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మంత్రి తిప్పర్తి మండల కేంద్రంతో పాటు జొన్నలగడ్డ గూడెం గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తిప్పర్తి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బద్దం రజిత - సుధీర్, జొన్నలగడ్డ గూడెం సర్పంచ్ అభ్యర్థి నామిరెడ్డి అనురాధ - వెంకట్రాంరెడ్డిలతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే అభివ ృద్ధి జరుగుతుందని తెలిపారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే





ఎలాంటి ప్రయోజనం ఉండదని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు ముగిసిన తర్వాత అన్ని గ్రామాలకు నిధులు కేటాయించి అభివ ృద్ధి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. గత 10 ఏండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని ఎద్దేవ చేశారు. పేద ప్రజలకు ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. బతుకమ్మ చీరల పేరిట 60 రూపాయల నాసిరకం చీరలను మహిళలకు ఇచ్చిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు చేసిందని అన్నారు. అదేవిధంగా మహిళలందరికీ నాణ్యమైన ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివ ృద్ధికి ప్రజలు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతకుంట్ల రవీందర్ రెడ్డి, తిప్పర్తి మాజీ సర్పంచ్ లు మోషె, రొట్టెల రమేష్, మాజీ ఎంపీటీసీలు కిన్నెర అంజి, ఎల్లయ్య, ఇండ్లూరు సర్పంచ్ అభ్యర్థి పాప కంటి సైదులు, సర్వారం సర్పంచ్ అభ్యర్థి మర్రి నరసయ్య, శిలార్మియా గూడెం సర్పంచ్ అభ్యర్థి కొత్తపల్లి శ్రీనివాస్, జంగిరెడ్డిగూడెం సర్పంచ్ అభ్యర్థి దాసరి జానయ్య, తాండార్ పల్లి సర్పంచ్ అభ్యర్థి కారే శ్రీరాములు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి....

## సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు

## పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్గొన్న సాధారణ ఎన్నికల పరిశీలకులు




**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**




ఖమ్మం జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ సిబ్బంది కేటాయింపు కొరకు రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేసామని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు అన్నారు.సాధారణ ఎన్నికల పరిశీలకులు, కలెక్టరేట్ కానారేన్స్ హాల్లో నిర్వహించిన పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు మాట్లాడుతూ నిబంధనల ప్రకారం పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ నిర్వహించి మండలాల వారీగా సిబ్బందిని కేటాయించడం జరిగిందని అన్నారు. 200 ఓటర్ల వరకు ఉన్న పోలింగ్ కేంద్రాలకు 1 పిఓ, 1 ఓపిఓ , 201 నుండి 400 ఓటర్ల వరకు ఉన్న పోలింగ్ కేంద్రాలకు 1 పిఓ, 2 ఓపిఓలు, 401 నుండి 650 ఓటర్ల వరకు ఉన్న పోలింగ్ కేంద్రాలకు 1 పిఓ, 3 ఓపిఓ లతో బ ృందాలు ఏర్పాటు చేసి రాష్ట్ర ఎలక్షన్ కమీషన్ కంప్యూటర్ సాఫ్ట్వేర్ ద్వారా ర్యాండమైజేషన్ చేసామని, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించు కునేందుకు 20 శాతం సిబ్బందిని రిజర్వ్ లో ఉంచడం జరిగిందని, మొదటి విడతకు మొత్తం 1582 బ ృందాలను సిద్ధం చేశామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించామని అన్నారు. మొదటి విడత ఎన్నికలు జరగనున్న 192 గ్రామ పంచాయతీలకు, 1740 వార్డులకు 20 శాతం సిబ్బంది రిజర్వ్ కలిపి 1899 పోలింగ్ అధికారులు, 2321 ఓపిఓ లను నియమించామని తెలిపారు. 235 పోలింగ్ కేంద్రాలలో ఉన్న 1740 పోలింగ్ స్టేషన్ లలో మొదటి విడత పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు సిబ్బంది సకాలంలో హాజరయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి టి. సునీల్ రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారిణి చైతన్య జైని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# క్రీడల వల్ల వ్యక్తిత్వ వికాసం తో పాటు, శారీరక దృఢత్వం.. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**అక్షరకలం నల్గొండ**

క్రీడల వల్ల వ్యక్తిత్వ వికాసం తో పాటు,శారీరక ద ృఢత్వం, మానసిక ధైర్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని కేంద్రీయ విద్యాలయం లో 15 వ వార్షికోత్సవ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. క్రీడల ద్వారా సహజసిద్ధంగా విలువలు, జట్టు భావన, పట్టుదల, క ృషి సమయపాలన విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దుతాయని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు,





క్రీడల్లోనూ ప్రతిభ కనబరిస్తే సమగ్ర వికాసం సాధ్యమవుతుందన్నారు. ఓటమి, విజయాలను సమానంగా స్వీకరించే సంస్కారాన్ని క్రీడలు నేర్పుతాయని, అందుకే ప్రతి విద్యార్థి కనీసం ఒక క్రీడను అభ్యసించే అలవాటు చేసుకోవాలన్నారు. కేంద్రీయ విద్యాలయ పాఠశాలలో చదువుకోవడం చాలా అదృష్టమని, బాగా చదువుకొని అన్ని



రంగాలలో అగ్రస్థానంలో నిలవాలని కోరారు. అంతకుముందు మార్చ్ ఫాస్ట్, రన్నింగ్, వాలీబాల్ క్రీడలలో పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ జి. శ్రీనివాసులు, యువజన క్రీడల అధికారి అక్బర్ అలీ, పిఈ టీ ఉత్కర్ష తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా, భాద్యతగా నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి నాయక్





**సూర్యాపేట అక్షర కలం**

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది కి ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి సాధారణ పరిశీలకులు రవి నాయక్ నిర్వహించారు.లెక్టరెట్ లోని విసి హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు గురువారం ర్యాండమైజేషన్ జరిపించారు. మొదటి విడత ఎన్నికలు జరిగే ఆత్మకూరు ఎస్, సూర్యాపేట, జాజిరెడ్డిగూడెం, నాగారం, నూతనకల్, మద్దిరాల, తిరుమలగిరి, తుంగతుర్తి మండలాల్లో లోని ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు,ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, సిబ్బందికి పోలింగ్ విధులను కేటాయించారు. జిల్లాలో మొదటి విడత లో 159 గ్రామ పంచాయతీల సర్పంచ్, 1442 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ సిబ్బంది కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులు 1683, ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, జడ్పీ సి ఈ ఓ వి వి అప్పారావు,డీపీఓ యాదగిరి, డి ఎల్ పి ఓ నారాయణ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## త్రివిధ దళాలకు ప్రతి ఒక్కరు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.. డొనేషన్ అందజేసిన కలెక్టర్

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

దేశ రక్షణకు ప్రాణాలను ఫణంగా పెట్టి అహర్నిశలు క ృషి చేస్తున్న త్రివిధ దళాలకు ప్రతి ఒక్కరు సహకరించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.ఈనెల 7న





నిర్వహించనున్న సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆమె త్రివిధ దళాలకు బాసటగా డొనేషన్ అందజేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్రివిధ దళాలు ఎల్లా వేళలా దేశాన్ని సంరక్షిస్తున్నందునే అందరూ ప్రశాంతంగా బ్రతుకగలుగుతున్నామని, అలాంటి సైనికలకు సహకారం అందిండంలో ప్రతి ఒక్కరు బాసటగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. త్రివిధ దళాల సైనికులకు బాసటగా నిలిచేందుకు ప్రతి సంవత్సరం డిసెంబర్ 7న సాయుధ దళాల పతాక దినోత్సవం గా నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లా సైనిక సంక్షేమ అధికారి టి. వనజ, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, మాజీ సైనికుల సంక్షేమ అసోసియేషన్ అధ్యక్షులు కే. భాస్కర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ రాజు, సభ్యులు శ్రీనయ్య, రాములు తదితరులు ఉన్నారు. ముందుగా ఎన్ సి సి క్యాడేట్లు, స్కౌట్ గైడ్స్ క్యాడెట్లు జిల్లా కలెక్టర్ కు డ్రమ్స్ తో స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు సాయుద దళాల దినోత్సవ సూచికగా బ్యాడ్జిని అలంకరించగా, జిల్లా కలెక్టర్ సాయిదలాల సహకారార్థం నిధులను డొనేట్ చేశారు.

## దానవాయిగూడెంలో మ ృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నేత– "చల్లా క ృష?"

**అక్షర కలం/ పాలేరు:**

పాలేరు నియోజకవర్గ పరిధిలోని 59 డివిజన్ దానవాయిగూడెం కి చెందిన నిరుపేద ఇరు కుటుంబాలకు చెందిన బొడ్డు రవి.వల్లపు కోటమ్మ ఇటీవల కాలంలో అకస్మాత్తుగా ఇద్దరూ మరణించారు. విషయం తెలుసుకున్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు తుంబురు దయాకర్ రెడ్డి సలహామేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు "చల్లా క ృష? " మ ృతుల ఇద్దరి కుటుంబాన్ని పరామర్శించి , ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి మనోధైర్యం ని నింపారు, శుక్రవారం బొడ్డు రవి, దహన సంస్కారాల కు వల్లపు కోటమ్మ దశదిన కార్యక్రమానికి లి " తమ వంతు సహాయంగా చల్లా క ృష? వారి ఇరువురి కుటుంబానికి చెరి 5000 చొప్పున వారి కుటుంబాలకు అందజేశారు. వారి ఇరువురి కుటుంబాలకు ఎల్లపుడూ కాంగ్రెస్ పార్టీ తరుపున అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో చల్లా క ృష? టీమ్ పాల్గొనడం జరిగిందని పేర్కొన్నారు..



# అధికారులు మానవతా దృక్పథంతో పని చేయాలి

### ప్రతి పేద విద్యార్థి ఉపకార వేతనం పొందేలా చూడాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

ప్రతి పేద విద్యార్థి ఉపకార వేతనం పొందేలా అధికారులు మానవతా ద ృక్పథంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆమె మండల విద్యాశాఖ అధికారులు, సంక్షేమ శాఖల అధికారులతో పాఠశాల విద్యార్థుల స్కాలర్షిప్ ల మంజూరు పై సమీక్ష నిర్వహించారు. వచ్చే శుక్రవారం నాటికి జిల్లాలో స్కాలర్షిప్ ల దరఖాస్తులు 30 శాతం దాటాలని ఆమె లక్ష్యాన్ని విధించారు. ఇందుకు ఎంఈఓ లు అంకితభావంతో పనిచేయాల్సిందిగా కోరారు. ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే తమ ద ృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. కులం ధ్రువపత్రం విషయంలో తహసిల్దార్లు జాప్యం లేకుండా సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆదేశించారు. బ్యాంక్ అధికారులు బ్యాంక్ అకౌంట్ ప్రారంభించే విషయంలో పూర్తి సహకారం అందించాలని, విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్ లను గ్రీన్ ఛానల్ ద్వారా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎల్ డి ఎం శ్రామిక్ ను ఆదేశించారు. ప్రత్యేకించి స్కాలర్షిప్ల కోసం ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ గ్రూపులో సమస్యలను పోస్ట్ చేయాలని చెప్పారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఎంతోమంది పేదవారు, కుటుంబం లో తల్లి లేదా తండ్రి లేని వారు స్కాలర్షిప్ల కోసం దరఖాస్తు చేసుకొంటున్నారని, వీటన్నిటిని ద ృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ, సంక్షేమ శాఖల అధికారులు మానవతా ద ృక్పథంతో ప్రతి విద్యార్థికి స్కాలర్షిప్ వచ్చేలా పనిచేయాలని ఆమె కోరారు. రెవిన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి శశికళ, ఎల్డీఎం శ్రామిక్, మండల విద్యాశాఖ అధికారులు, సంక్షేమ శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.





# ఎంవిఎన్ జీవితం అందరికీ ఆదర్శనీయం

### ప్రతియేటా ఉచిత మోకాలు చిప్ప ఆపరేషన్లు చేయడం అభినందనీయం

### ఐఎంఏ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు

### ఆయన స్ఫూర్తిని కొనసాగించేందుకే సేవా కార్యక్రమాలు

### డాక్టర్ మల్లు అరుణ్ రెడ్డి

### సేవా కార్యకమాల్లో సత్యావతి హాస్పిటల్ భాగస్వామ్యం

### డాక్టర్ రాం మనోహర్

**అక్షరకలం – నల్గొండ టౌన్**



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ మల్లు వెంకట నరసింహారెడ్డి జీవితం అందరికీ ఆదర్శనీయమని, ఆయన అందించిన పోరాట సూర్తిని, మానవత విలువలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు, నీలగిరి ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రమేష్, మాజీ అధ్యక్షురాలు డాక్టర్ అనిత రాణి అన్నారు. శుక్రవారం నల్లగొండలోని సత్యావతి హాస్పిటల్ లో మల్లు వెంకట నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆమె మనవడు, ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ మల్లు అరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణానికి చెందిన 94 సంవత్సరాల కంది సూర్యనారాయణ కు ఉచిత మోకాలు చిప్ప మార్పిడి ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవిఎన్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన డాక్టర్లు పుల్లారావు, రమేష్, అనిత రాణి మాట్లాడుతూ ఎం వి ఎన్ జీవితమంతా త్యాగాలమాయం అంటూ జీవితాంతం నిరుపేదల కోసం అభ్యున్నతి కోసం పరితపించారని గుర్తు చేశారు. ఆయన చరిత్రను మర్చిపోకుండా భవిష్యత్ తరాలకు అందించేందుకు ఆయన పేరుతో నిర్వహించే సేవా కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. ప్రతీ యేటా వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఉచిత మోకాలు మార్పిడి ఆపరేషన్ అభినయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని కోరారు. ఎం వి ఎన్ మనవడు, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు మల్లు అరుణ్ రెడ్డి మాట్లాడుతూ సాయుధ పోరాట యోధుడు ఎం వి ఎన్ తన జీవితాన్ని అట్టడుగు వర్గాల కోసం ధరపోసిన గొప్ప నాయకుడు అన్నారు. గొప్ప వ్యక్తుల సూర్తేని ముందుకు తీసుకుపోయేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయని భావిస్తున్నట్లు చెప్పారు. అందుకే ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్ లోనూ మరింత ముందుకు తీసుకుపోతామని, ఇందుకు సంపూర? సహకారం అందిస్తున్న సత్యవతి హాస్పిటల్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. సత్యావతి హాస్పిటల్ ఎండి డాక్టర్ రాంమనోహర్ మాట్లాడుతూ మల్లు వెంకట నరసింహారెడ్డి సూర్తేగా ఎన్నో కార్యక్రమాలు ప్రతీ సంవత్సరం చేయడం చాలా సంతోషకరమన్నారు. అందులో మా సత్యవతి హాస్పిటల్ భాగస్వామ్యం కావడం ఇంకా సంతోషంగా ఉన్నదని, మేము కూడా అనేక సేవా కార్యక్రమల్లో పాల్గొంటున్నామని చెప్పారు. ఉచిత మెడికల్ క్యాంపు లు, నిరుపేదలకు ఉచిత సర్వీస్ కూడా అందిస్తున్నామని వివరించారు. ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం కార్యనిర్వాహక కార్యదర్శి పీ. నర్సిరెడ్డి మాట్లాడుతూ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రతినెల మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని అలాగే మల్లు వెంకట్ నరసింహ రెడ్డి వర్ధంతి సందరరేగా పేద ప్రజలకు ఉచిత మోకాలు చిప్ప మార్పిడి నల్లగొండలోని సత్యవతి హాస్పిటల్ లో వారి మనవడు మల్లు అరుణ్ కుమార్ రెడ్డి చేస్తున్నారని చెప్పారు. డాక్టర్ అరుణ్ కి సత్యవతి హాస్పిటల్ యజమాన్యానికి ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. వైద్య సేవలు కాకుండా విద్యార్థులకు కరాటే ఉచిత కంప్యూటర్ శిక్షణ, మహిళలకు టైలరింగ్, క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. మా సంస్థ చేస్తున్న సేవలను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పత్రిక విలేకరుల సమావేశంలో డాక్టర్ చైతన్య, డాక్టర్ సంపద, డాక్టర్ జానకి, సత్యవతి వైద్యశాల ఎండి సత్యనారాయణ, కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్యాకల్టీ శంకర్ పాల్గొన్నారు.

# సాయి ఈశ్వర్ చారి ఆత్మహత్యాయత్నానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 05:**

సాయి ఈశ్వర్ చారి ఆత్మహత్యాయత్నానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీని విస్మరించిన నేపథ్యంలో మేడ్చల్ లో సాయి ఈశ్వర్ చారి ఆత్మహత్యకు ప్రయత్నించడంతో శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందరరేగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లాలో బీసీ డిక్లరేషన్ సభ పేరుతో అనేక హామీలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకపోవడంతో బీసీ ఉద్యమకారుడు ఈశ్వర్ చారి భావోద్వేగానికి గురై, ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం జరిగిందని అన్నారు. ఈ సంఘటనకు కారణమైన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఎంతమంది బలయితే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తోందో బీసీ సమాజానికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎవరికైనా ప్రాణహాని జరిగితే పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్మల శ్రీనివాస్, బీసీ నాయకులు గజెల్లి వెంకటయ్య, శాఖపూరి భీమ్ సేన్, చంద్రగిరి చంద్రమౌళి, మంచర్ల సదానందం, వేముల అశోక్, చలిమల అంజయ్య, రామగిరి రాజన్నచారి, కొండా శ్రీనివాస్, పెద్దపల్లి సూరన్న, ఎండి రఫీ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955